@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
శనివారం
12 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :72
పేజీలు : 12 వెల : 5/-
MN MEDIA PUBLICATION PVT LTD
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |






## స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

# కులగణన తప్పనిసరి

- బీసీల జనాభా లెక్కలు తేల్చాలి..
- కులగణన చేపట్టాలి
- బీసీ రిజర్వేషన్లు దానం కాదు.. హక్కు: మంత్రి వాకిటి శ్రీహరి
- కేంద్ర జనగణనలో బీసీల కులగణన తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్



హైదరాబాద్

దేశవ్యాప్తంగా బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా తేల్చడంతోపాటు.. వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చిన దానం కాదని, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా సాగిన పోరాటం ఫలితంగా లభించిన హక్కు అని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం చేయాలంటే ముందుగా వారి జనాభా ఎంత ఉందో - మిగతా 11లో

# విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం



- బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలనేదే నా లక్ష్యం
- విద్యారంగంలో ఉత్తమ విధానాలు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నా
- ఏడాదిలో విద్యకు రూ.27,663 కోట్లు కేటాయించాం
- పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
- మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నాం
- శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం

హైదరాబాద్

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలనేదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అందరూ జెన్?జీ గురించి ఆలోచిస్తుంటే తాను జెన్ ఆల్ఫా, జెన్ బీటా గురించి కూడా ఆలోచిస్తున్నానన్నారు. దేశం భవిష్యత్ తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసించానని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ విద్యా విధానాలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యకు రూ.18,955 కోట్లు కేటాయిస్తే - మిగతా 11లో

BRICS 2026

## బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి



## 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!



# పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు

- అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం
- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరిపాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026'ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ - మిగతా 11లో

# గ్రీన్ ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

- రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోము
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కేంద్రం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకంలో ఎక్కడా రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలనే నిబంధన లేదు
- ఎంపిక చేసిన గ్రామాల్లో మైక్రో గ్రిడ్ల నిర్మాణం
- థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముంది




హైదరాబాద్

రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన సృష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమృద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే 'మైక్రో గ్రిడ్' ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్) చేపట్టామని - మిగతా 11లో



## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత

సంపాదకీయం

# పెట్రో.. పసిడి.. రూపాయి.. చివరకు దారెటు?

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే మూడు కీలక అంశాలు ఒకేసారి ప్రతికూల దిశలో కదులుతున్నప్పుడు ఆందోళన చెందడం సహజం. పెట్రోల్, డీజిల్ ధరలపై ఒత్తిడి, పసిడి ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణత– ఈ మూడు పరిణామాలు ప్రస్తుతం సామాన్యుడి నుంచి వ్యాపార వర్గాల వరకు ప్రతి ఒక్కరినీ కలవరపెడుతున్నాయి. వీటికి తోడు అంతర్జాతీయంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలు, పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడిచమురు మార్కెట్‌లో అనిశ్చితి వంటి అంశాలు పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ప్రశ్న ఒక్కటే– పెట్రో.. పసిడి.. రూపాయి.. చివరకు దారెటు? చమురు ధరల పెరుగుదల అనేది కేవలం వాహనదారుల జేబుపై పడే భారం కాదు. అది ఆర్థిక వ్యవస్థలోని దాదాపు ప్రతి రంగాన్నీ తాకే ప్రభావశీలమైన అంశం. భారతదేశం తన ఇంధన అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగినప్పుడు దిగుమతి బిల్లు పెరుగుతుంది. అదే సమయంలో దేశీయ కరెన్సీ బలహీనపడితే, విదేశీ మారకంలో చెల్లించాల్సిన మొత్తం మరింత భారమవుతుంది. అంటే చమురు ధర పెరగడం ఒక సమస్య అయితే, రూపాయి విలువ పడిపోవడం ఆ సమస్యను రెట్టింపు చేసే ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇంధన ధరల ప్రభావం రవాణా రంగంతో మొదలై వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగం, సరఫరా వ్యవస్థ, రిటైల్ మార్కెట్ వరకు విస్తరిస్తుంది. లారీలు, బస్సులు, ట్యాక్సీలు, సరుకు రవాణా వాహనాల నిర్వహణ వ్యయం పెరిగితే దాని ప్రభావం చివరకు వస్తువుల ధరలపై పడుతుంది. రైతులకు డీజిల్ ధర పెరగడం అంటే సాగునీటి పంపులు, వ్యవసాయ యంత్రాలు, పంట రవాణా వంటి అనేక ఖర్చులు పెరగడమే. పరిశ్రమలకు ఇంధన వ్యయం పెరిగితే ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఉద్యమమే మందు ఉత్పత్తిదారుడు ఆ భారాన్ని పూర్తిగా భరించలేకపోతే వినియోగదారుడిపైనే కొంత భాగాన్ని మోపాల్సి వస్తుంది. ఇదే ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రధాన మార్గాల్లో ఒకటి. ఇంధన ధరలు పెరిగినప్పుడు రవాణా ఖర్చులు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే ఆహారం నుంచి తయారీ వస్తువుల వరకు అనేక ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే చమురు ధరల కదలికను కేవలం పెట్రోల్ బంకుల వద్ద కనిపించే ధరలతో కొలవడం సరికాదు. దాని ప్రభావం కుటుంబ బడ్జెట్‌లోని అనేక అంశాలపై పరోక్షంగా కనిపిస్తుంది. ఇక రూపాయి విలువ విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే దిగుమతుల వ్యయం పెరుగుతుంది. చమురు మాత్రమే కాదు –ఎలక్ట్రానిక్ పరికరాలు, యంత్రాలు, కొన్ని పారిశ్రామిక ముడి పదార్థాలు, రసాయనాలు, ఇతర దిగుమతి ఆధారిత వస్తువుల ధరలపైనా ప్రభావం పడుతుంది. అయితే రూపాయి పతనానికి అంతా ప్రతికూలమే అని చెప్పలేం. ఎగుమతిదారులకు కొంత ప్రయోజనం లభించే అవకాశం ఉంటుంది. కానీ దేశ ఆర్థిక వ్యవస్థలో దిగుమతుల ప్రాధాన్యం అధికంగా ఉన్న పరిస్థితుల్లో కరెన్సీ బలహీనత ద్రవ్యోల్బణ ఒత్తిడిని పెంచే ప్రమాదం మాత్రం విస్మరించలేనిది. ఈ నేపథ్యంలో బంగారం మరో ప్రత్యేక కథ చెబుతోంది. సాధారణంగా అంతర్జాతీయ అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, మార్కెట్లలో అస్థిరత పెరిగినప్పుడు పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గుచూపుతారు. బంగారానికి అలాంటి సమయంలో డిమాండ్ పెరగవచ్చు. దేశీయంగా రూపాయి బలహీనపడటం కూడా రూపాయి లెక్కల్లో బంగారం ధర పెరగడానికి కారణమయ్యే అవకాశం ఉంది. అందుకే ఒకవైపు స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతుంటే మరోవైపు పసిడి ధరలు పైకి కదలడం కనిపిస్తుంది.బంగారం ధర ఎప్పుడూ ఒకే దిశలో పెరుగుతుందని భావించడం కూడా పొరపాటే. అంతర్జాతీయ వడ్డీ రేట్లు, అమెరికా డాలర్ బలం, కేంద్ర బ్యాంకుల విధానాలు, పెట్టుబడిదారుల సెంటిమెంట్, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై అంచనాలు వంటి అనేక అంశాలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. అందుకే రోజువారీ ధరల మార్పులను చూసి భయపడటం కన్నా, దీర్ఘకాలిక ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడం అవసరం. మరోవైపు స్టాక్ మార్కెట్లలో కనిపిస్తున్న ఒడిదుడుకులు కూడా ఈ సమీకరణంలో భాగమే. ముడిచమురు ధరలు పెరిగితే దిగుమతి ఆధారిత కంపెనీల ఖర్చులు పెరిగే అవకాశం ఉంటుంది. రూపాయి బలహీనపడితే విదేశీ మారకపు రుణాలు లేదా దిగుమతులపై ఆధారపడే సంస్థలపై ఒత్తిడి రావచ్చు. అదే సమయంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను తగ్గిస్తే మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరగవచ్చు. అయితే కొన్ని ఎగుమతి ఆధారిత రంగాలకు బలహీన రూపాయి అనుకూలంగా మారే అవకాశమూ ఉంది. కాబట్టి మార్కెట్‌లో ప్రతి రంగం ఒకే విధంగా ప్రభావితమవుతుందని భావించడం సరికాదు. అందువల్ల పెట్రో, పసిడి, రూపాయి అనే మూడు సూచికలను విడివిడిగా చూడటం కన్నా వాటి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. చమురు ధరలు పెరిగితే దిగుమతి బిల్లు పెరుగుతుంది; దిగుమతి బిల్లు పెరిగితే రూపాయిపై ఒత్తిడి రావచ్చు; రూపాయి బలహీనపడితే దిగుమతులు మరింత ఖరీదవుతాయి; అంతర్జాతీయ అనిశ్చితి పెరిగితే బంగారం వైపు పెట్టుబడులు మళ్లవచ్చు; మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింటే స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతాయి. ఈ పరిణామాలన్నీ చివరకు సామాన్యుడి జీవన వ్యయంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి నేటి పరిస్థితి కేవలం ధరల పెరుగుదల కథ కాదు –ఆర్థిక స్థిరత్వానికి ఎదురవుతున్న పరీక్ష. తాత్కాలిక ఉపశమన చర్యలతోపాటు దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇది. పెట్రో మంటను తగ్గించాలి, రూపాయి విలువను నిలబెట్టే ఆర్థిక పునాదులను బలోపేతం చేయాలి, పసిడి ధరల ఊగిసలాట వెనుక ఉన్న అంతర్జాతీయ అనిశ్చితిని అర్థం చేసుకోవాలి. అప్పుడే ద్రవ్యోల్బణం నుంచి సామాన్యుడికి ఉపశమనం లభిస్తుంది. ప్రపంచ పరిణామాలు మన తలుపు తట్టకముందే వాటి ప్రభావాన్ని అంచనా వేసి సిద్ధపడటమే సమర్థ ఆర్థిక పాలన. లేకపోతే పెట్రో మంట, పసిడి మెరుపు, రూపాయి పతనం– మూడూ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాలుగా మారే ప్రమాదం ఉంది. ప్రశ్న దారెటు? అనేదే కాదు; సరైన దారిని ఇప్పుడే ఎంచుకోగలమా? అన్నదే అసలు ప్రశ్న

# సమష్టి స్వరం సాధ్యమేనా!

రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఇరాన్‌తో అమెరికా లడాయి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు వగైరాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని ఊపిరాడకుండా చేస్తున్న తరుణంలో న్యూఢిల్లీలో శని, ఆదివారాల్లో బ్రిక్స్ దేశాల 18వ శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఇప్పటికే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ రాగా... చైనా అధ్య క్షుడు షీ జిన్‌పింగ్ శనివారం చేరుకుంటారు. ఆయన ఏడేళ్ల తర్వాత మన దేశం వస్తున్నారు. ఇక ఇరాన్ అధ్యక్షుడొకరు భారత్‌కొచ్చి ఎనిమిదేళ్లవుతుండగా, పెజెష్కియాన్ అడుగుపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీతో పుతిన్ ద్వైపాక్షిక సమావేశం జరగటం,ఆ వెంటనే పెజెష్కియాన్ కూడా ఆయనతో ద్వైపాక్షిక భేటీ కావటంతో పాటు, తదనంతరం జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశంలో కూడా పాలుపంచుకోవటంతో దౌత్య సందడి ముందే మొదలైనట్టయింది. ఆవిర్భవించిననాడు బ్రిక్స్‌వి బుడి బుడి అడుగులే. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాల విదేశాంగమంత్రులు 2006లో తొలిసారి సమావేశమై కూటమిగా ఏర్పడాలని నిర్ణయించారు. 2009లో తొలి శిఖరాగ్ర సమావేశం జరిగింది. దక్షిణాఫ్రికా 2011లో చేరాక చివరిలో 'ఎస్' చేరి బ్రిక్స్ అయింది. అటుపై వరసగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఇండొనేసియాలు వేర్వేరు సంవత్సరాల్లో చేతులు కలిపాయి. మొత్తంగా ఇది 20 దేశాల కూటమిగా రూపొందింది. ప్రపంచ జనాభాలో బ్రిక్స్ దేశాల వాటా 49.5 శాతం. ప్రపంచంలోని నాలుగోవంతు భూభాగం దీని సొంతం. ప్రపంచ జీడీపీలో దాదాపు 30 శాతం వాటా. వాణిజ్య ఎగుమతుల్లో 21.6 శాతం, దిగుమతుల్లో 17.3 శాతం వాటా ఈ దేశాలదే. ప్రపంచ ఇంధన ఉత్పత్తిలో బ్రిక్స్ వాటా 40 శాతం. కొనుగోలు శక్తిలో జీ7 దేశాలకన్నా బ్రిక్స్ దేశాలదే అధికం. ప్రపంచ బ్యాంకుకు ప్రత్యా మ్నాయంగా పేద దేశాలకు తోడ్పడే సుస్థిర పట్టణాభివృద్ధి ప్రణాళిక, మౌలిక సదుపాయా లపై సూచనలివ్వటం, వాటి వ్యయానికి నిధులు సమకూర్చటం తదితరాలను చైనాలోని షాంఘైలో ప్రధాన కార్యాలయం ఉన్న బ్రిక్స్‌కు చెందిన న్యూ డెవెలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) చూస్తోంది. సభ్యదేశాల జాతీయ కరెన్సీల్లో వాణిజ్యం నెరపుతూ డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవటం, చెల్లింపులకోసం స్విఫ్ట్ వంటి పేమెంట్ విధానంలోకాక 'బ్రిక్స్ పే' ద్వారా లావాదేవీలు జరపటం




ఇప్పటికే మొదలయ్యాయి. ఇన్నివిధాల సహాయ సహకారాలు కొనసాగే బ్రిక్స్ ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందా అనే సంశయం చాలా మందికి ఉంది. ఎందుకంటే ఈ కూటమిలోని దేశాలే వేరే కూటముల్లో ఉన్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ అమెరికా కనుసన్నల్లో నడుస్తాయి. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికాకు సహకరిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. భారత్, చైనాల మధ్య సరిహద్దు వివాదాలు సరేసరి. అయితే ఆగిపోవటం కన్నా అడుగు ముందుకేయటమే అందరికీ ప్రయోజనకరం. కలిసి పనిచేసే సంస్కృతి పెంపొందటంవల్ల అపోహలు తొలగే అవకాశం ఉంటుంది. దగ్గరయ్యేందుకు వీలుంటుంది. సమష్టి కార్యా చరణ అవసరమైన రంగాలు చాలానే ఉన్నాయి. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ, ఐక్యరాజ్యసమితిని బహుళ ప్రాతినిధ్య సంస్థగా చేయాలన్న డిమాండ్ వగైరాల్లో ఈ దేశాలు సమష్టిగా పనిచేయొచ్చు. వాతావరణం, విద్య, ఇంధనం, డిజిటల్ పేమెంట్ వేదికలు వగైరాల్లో సహకరించుకోవచ్చు. అలాగని కల్లోల కాలంలో కూటములు మనుగడ అంత సులభమేమీ కాదు. తమపై అమెరికా ప్రకటించిన దురాక్రమణ యుద్ధాన్ని బ్రిక్స్ ఖండించాలని ఇరాన్ బలంగా కోరుకుంటోంది.

అదే సమయంలో తమపై ఇరాన్ సాగిస్తున్న దాడుల్ని కూడా వ్యతిరేకించాలని సౌదీ, యూఏఈ ఆశిస్తాయి. అందుకే బ్రిక్స్ ఉమ్మడి ప్రకటన అంత సులభమేమీ కాదు. ఇటీవల బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు నేరుగా అమెరికానూ, ఇజ్రాయెల్‌నూ ప్రస్తావించకుండా ఇరాన్‌పై దాడిని ఖండించింది. అక్కడైతే సౌదీ, యూఏఈ సభ్యదేశాలు కాదు. ఇక్కడ పరిస్థితి వేరు. ఈ సమస్యను బ్రిక్స్ ఎలా పరిష్కరించుకుంటుందో చూడాల్సివుంది. ఆ దేశాలకూ, ఇరాన్‌కూ మధ్య ఏదోమేర సామరస్యం సాధించగలిగితే, సమష్టి స్వరం వినిపించగలిగితే బ్రిక్స్ బలం మరింత పెరుగుతుంది.

# డప్పులెన్ని కొట్టినా భంగపాటు తప్పదు!

ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థిత్వం సహజం. అధికార పక్షం తన విధానాలను చెప్పుకోవచ్చు. ప్రతిపక్షం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టవచ్చు. అవసరమైతే తీవ్రంగా విమర్శించవచ్చు. బాధ్యత గల పాలకపక్షం సానుకూలంగా స్వీకరించి, సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. కానీ విమర్శల పట్ల విద్వేషంతో వ్యవహరించడం సరికాదు. తాజాగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నవి. ఈ పరిస్థితులు ఉత్పన్నం కావడానికి కారకులు ఎవరు? 6 గ్యారెంటీలు, 420 హామీలు, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులైనప్పటికీ అమలు చేయకపోవడంతోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పట్ల నిరసన వ్యక్తం చేయడానికి నల్ల టీషర్టులు ధరించి వచ్చిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేటు బయటే అడ్డుకొని రోడ్డుమీదనే వారిపై దౌర్జన్యం చేసే అధికారం పోలీసులకు ఉన్నదా? అసెంబ్లీ బయట ఎలాంటి ఆందోళనలు, అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహించడానికి నియమితులైన పోలీసులకు శాసనసభ్యులు ఏ దుస్తులు ధరించి అసెంబ్లీకి రావాలని నిర్ణయించే అధికారం ఎవరిచ్చారు? ఇది పోలీసుల అత్యుత్సాహమా? లేక ముఖ్యమంత్రి మౌఖిక ఆదేశాలా? మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తన దారుణం.

మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జీ.జగదీశ్‌రెడ్డిపై దౌర్జన్యానికి దిగి గాయపర్చిన పోలీసుల ప్రవర్తనను ఏ విధంగా అర్థం చేసుకోవాలి? తెలంగాణ ప్రదాత, బంగారు తెలంగాణ ఆవిష్కర్త కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవడం, ఆ వ్యాఖ్యలపై మండిపడుతూ బీఆర్‌ఎస్ నేతలు నిరసనలు చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. దారుణమైన భాష, చావుడప్పు వంటి నిరసన పద్ధతులు రాజకీయాలను ఏ దిశకు తీసుకువెళు ్తన్నాయి? ప్రజలకు, భవిష్యత్తు తరాలకు ఏ దిశానిర్దేశం చేయనున్నాయనే విషయాన్ని తలచుకుంటేనే అసహ్యం వేస్తున్నది. అవమానాలతో ప్రతీకారం తీర్చుకోవడం అప్రజాస్వామికం. ఆ ఉద్యమం ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టింది. అలాంటి రాష్ట్రంలో రాజకీయ నాయకులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నది. ప్రత్యర్థిని శత్రువుగా చూడకుండా ప్రత్యర్థిగానే చూడాలి. అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష స్థానం కూడా శాశ్వతం కాదు. కానీ రాజకీయ విలువలు మాత్రం శాశ్వతంగా తరతరాలకు మిగులుతాయి. భవిష్యత్తు వర్గాలకు దిశానిర్దేశం చేస్తాయి. అందుకే రాజకీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

పార్టీలు తమ నాయకులు, కార్యకర్తలకు రాజకీయ భాషపై స్పష్టమైన హద్దులు విధించాలి. శాసనసభ, శాసనమండలి చర్చలకు ఉన్నత ప్రమాణాలు తీసుకురావాలి. వ్యక్తిగత విమర్శల స్థానంలో విధానపరమైన పోరాటాన్ని ప్రోత్సహించాలి. ప్రజలు రాజకీయ నాయకుల నుంచి చావుడప్పులు కాదు.. చర్చలు కోరుతున్నారు.. దూషణలు కాదు.. దిశానిర్దేశం కోరుతున్నారు. ప్రత్యర్థుల పతనం కాదు.. రాష్ట్ర ప్రగతిని కోరుతున్నారు. రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్లు సాగిన రాజకీయాల వలె తెలంగాణ రాజకీయాలు మళ్లీ ఆ దిశగా అడుగులు పడుతాయని ఆశిద్దాం.2014లో



ఒకసారి సభలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక విలువైన ప్రకటన చేశారు.

అదేమిటంటే సభలో విచక్షణారహితంగా ఆరోపణలు చేయడం కాదు. ఆ ఆరోపణలకు రుజువులుండాలి, లేనిపక్షంలో శిక్షలుండాలి అని. అయితే దానికి స్పందిస్తూ కొంతమంది కాంగ్రెస్ శాసనసభ్యులు అయితే చేసే ఆరోపణలకు, విమర్శలకు డాక్యుమెంట్లు చూపాలా? లేదా దస్తావేజులు కావాలా? అంటూ ఎద్దేవా చేశారు. చట్టం ప్రకారం ఎన్ని నిబంధలున్నప్పటికీ, నైతికతను పాటించకుండా సభను పక్కదారి పట్టించే నిరాధార ఆరోపణలు చేసి, ఎంత సంచలనానికి తెరలేపితే అంత పాపులారిటీ వస్తుందనుకోవడం ఆ శాసనసభ్యుల మానసిక దౌర్బల్యానికి, బాధ్యతారాహిత్య ప్రవర్తనకు నిదర్శనం. ఇవన్నీ చూస్తున్నపుడు ఒక విషయం స్పష్టమవుతుంది. త్యాగాల బాటలో నడిచిన వారికి, భోగాల నటనలు నేర్చిన వారికి ఆలోచనలో, ఆచరణలో ఎంత తేడా ఉంటుందో బోధపడుతుంది.

తెలంగాణ ఉద్యమం జరుగుతున్నపుడు కూ డా అవకాశవాద రాజకీయాలతో తెలంగాణ ఏ ర్పాటును ఆలస్యం చేసి వందలాది మంది యువకుల బలవన్మరణాలకు కారకులైన కాంగ్రెస్ వారే ఇప్పుడు తెలంగాణ పాలకులుగా అవతరించారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతోనో సాధించుకున్న స్వరాష్ట్ర శాసనసభలో కూర్చున్నామన్న పవిత్రభావన, మర్యాదపూర్వక ప్రవర్తన పాలకవర్గ సభ్యులలో కొంతమందికి లేకపోవడం బాధాకరం. రోడ్డుపై నిలబడి.. తెలంగాణ శాసనసభ అనే బోర్డును చూసి నా గుండెలు ఆనందంతో ఉప్పొంగిపోయాయి అని ఉద్యమంలో సీరియస్‌గా పాల్గొన్న ఒక ఉపాధ్యాయుడు నాతో చెప్పిన మాటల్లో ఉన్న పులకరింత, భావోద్వేగం కనిపించింది. ఆయనకు తెలంగాణ పట్ల ఉన్న ఆరాధ్య భావనను స్పష్టంచేసింది. కానీ, వీరుల త్యాగాల పునాదులపై నిర్మించుకున్న సభలో శాసనసభ్యులుగా కూర్చున్న వారికి లేకపోవడం ఎంత భావదారిద్ర్యం? వీరు తెలంగాణ ఉద్యమంతో కానీ, సమాజంతో కానీ అనుసంధానం కాకపోవడమే ఇందుకు కారణం.

సొంత రాష్ట్రాన్ని సాధించుకోవడం, ఆత్మగౌరవాన్ని ప్రకటించుకోవడం, నాలుగున్నర కోట్ల ప్రజల అనేక ఆకాంక్షలు నెరవేర్చే సభకు ప్రాతినిధ్యం వహించడం ఇవేవి వారికి మహోన్నతమైనవిగా తోచడం లేదు. ఆ సంబురాన్నే వారు ఆస్వాదించడం లేదు. మహోన్నత ఉద్యమాన్ని సఫలీకృతం చేసి సాధించుకున్న చారిత్రక సందర్భంలో ఈ మట్టి, ఇక్కడి మనుషుల ఋణం తీర్చుకొనే నిర్ణయాత్మక పాత్రను తాము పోషించవలసిన కర్తవ్యాన్ని గుర్తెరిగే ఉద్వేగిక స్థితిలో వారు లేరు. కుట్రదారులతో కరచాలనం చేసి, కలిసి నడిచిన వారికి అస్తిత్వ స్పృహ ఉంటుందనుకోవడం కూడా అత్యాశే!

ఎవరు ఎన్ని శాపనార్థాలు పెట్టినా? ఎవరు ఎన్ని నిందలు వేసినా? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ఎవరు ఎన్ని ప్రగల్భాలు పలికినా? ఎవరు ఎన్నిసార్లు చావు డప్పు?ప్పలు కొట్టినా, ఎన్నిరకాల విషం చిమ్మే ప్రయత్నాలు చేసినా కేసీఆర్ సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ఆయన తిరిగి మళ్లీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరు. ఇది పరిణతి చెందిన తెలంగాణ సమాజం భావన. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ ఆయనపై ముప్పేట దాడి చేశారు. కానీ, అతడే ఒక సైన్యమై తెలంగాణ ప్రదాతగా నిలిచాడు. ఇప్పుడు కూడా తెలంగాణ ద్రోహులు మళ్లీ అదే తరహా దాడిని కొనసాగించాలని చూస్తున్నారు.

తెలంగాణ సాధించడానికి తానొక్కడై మొదటి అడుగు వేశాడు. కోట్లాది పాదాలు ఆయన దారి లో అడుగులు కలిపాయి. తెలంగాణ సమాజమే అండగా నిలిచింది. ఇప్పుడు ఆ సమాజమే కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్న దృఢసంకల్పంతో ఉన్నది. ఈ పవిత్ర కార్యంలో అడ్డు వచ్చే ప్రగతి నిరోధకులు, ప్రజల సంకల్ప పదఘట్టనల కింద తెలంగాణ వ్యతిరేకులు నలిగిపోక తప్పదు. కేసీఆర్ అంటే ఓర్వలేని వాళ్లు డప్పులెన్ని కొట్టినా, వారికి భంగపాటు తప్పదు. ప్రజల చేతుల్లో ప్రజాస్వామిక తీర్పులో గుణపాఠం తప్పదు! పరిణామాలన్నీ చూస్తున్న ప్రజానీకం సరైన సమయం కోసం వేచి చూస్తున్నది.ావస్త్రఅంశ్రీఘ్అజవ దీత్ఘుఅఎష్ట్ర

పార్టీలు తమ నాయకులు, కార్యకర్తలకు రాజకీయ భాషపై స్పష్టమైన హద్దులు విధించాలి. శాసనసభ, శాసనమండలి చర్చలకు ఉన్నత ప్రమాణాలు తీసుకురావాలి. వ్యక్తిగత విమర్శల స్థానంలో విధానపరమైన పోరాటాన్ని ప్రోత్సహించాలి. ప్రజలు రాజకీయ నాయకుల నుంచి చావుడప్పులు కాదు.. చర్చలు కోరుతున్నారు.. దూషణలు కాదు.. దిశానిర్దేశం కోరుతున్నారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

(మన మీ వార్త న్యూస్): సెప్టెంబర్ 11, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ఐదు రోజుల పని విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌తో పాటు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు గత 11 సంవత్సరాలనుండి ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బియూ) ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలో భారీ ధర్నా ని4ర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు యూనిట్ కన్వీనర్ రమేష్, గురునాథ్ లు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు,ఆర్ బిఐ, ఎన్ఏబీఏఆర్ డీ, ఎస్ ఈబీఐ, ఎల్ఐసి వంటి సంస్థలకు ఇప్పటికే 5 రోజుల పని విధానం అమలులో ఉందని,బ్యాంకులకి కూడా ఇప్పటికే సానుకూల పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, అమలులో జరుగుతున్న జాప్యాన్ని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బ్యాంకు ఉద్యోగులు పని వేళలు ముగిసిన తర్వాత కూడా పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం విధులు




నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంకేతికత పెరిగినా పని భారం మాత్రం తగ్గలేదు. ఉద్యోగుల పని--జీవిత సమతుల్యత కోసం 5 రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని నాయకులన్నారు. బ్యాంకుల లాభాల్లో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొంటూ న్యాయమైన పీఎల్ఐని అందరికీ సమానంగా, పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఎన్ పీఎస్ స్థానంలో ఓపీఎస్ పునరుద్ధరణ, పెన్షన్ సమస్యల పరిష్కారం, రిటైర్డ్ ఉద్యోగుల వైద్య బీమా భారాన్ని తగ్గించడం తదితర సమస్యలను కూడా పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. "5 రోజుల పని దినాలు,తగినంత సిబ్బంది, గ్రాట్యుటీ పెంపు, ఎన్ పీఎస్ లో అదనంగా జమ చేసే 4% చందాపై ఆదాయపు పన్ను మినహాయింపు, పెన్షన్ అప్డేషన్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ఐబీఏ సానుకూలంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలి, లేనియెడల ఇదివరకే ప్రకటించిన విధంగా నెల చివరన జరిగే మూడు రోజుల సమ్మెకు అక్టోబర్ లో నిరవధిక సమ్మెకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. సమ్మెను విజయవంతం చేసిన బ్యాంకు ఉద్యోగులకు , అధికారులకు , ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఇతర ట్రేడ్ యూనియన్లకు యూఎఫ్ బీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మెలో నిజామాబాద్ జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 1000 మంది ఉద్యోగులు, అధికారులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారన్నారు. ఈ సమ్మెలో యూఎఫ్ బీయూ నాయకులు రాజు, మనోజ్ సింగ్ , వంశీ, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అప్సర సుల్తానా

చిట్యాల, సెప్టెంబర్ 11:(మీవార్త)

చిట్యాల మండలం శాంతినగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోషణ్ మేళా, పోషకాహార వంటకాల ప్రదర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ రజిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అప్సర సుల్తానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, కూరగాయలు, చిరుధాన్యాలను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆహారంలో పంచదార, ఉప్పు, నూనెను తక్కువ మోతాదులో వినియోగించాలని సూచించారు.

కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహిళలు, తల్లులు వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. వంటకాల పోటీలో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి బహుమతులు అందజేశారు.





గ్రామ సర్పంచ్ కొడారి ఓదెలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించగలమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల లక్ష్మి, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, మహిళలు, కిశోర బాలికలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

చిట్యాల సెప్టెంబర్ 11 మీవార్తా

తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు చిట్యాల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ పోరాటం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ప్రజల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ విమోచన పోరాట చరిత్రలో ఆయన పాత్రను, ఆనాటి ప్రజల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావించి, పాఠశాలలు,



కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా వేదికలపై సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. తెలంగాణ సప్త సంకల్పాలు అమలు చేయాలి. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను శాశ్వతంగా పరిరక్షించేందుకు తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్రను భావితరాలకు అందించడం, వారి త్యాగాలను స్మరించుకోవడం, చారిత్రక ప్రదేశాలను పరిరక్షించడం, చారిత్రక ఆధారాలను భద్రపరచడం, యువతలో చరిత్రపై అవగాహన పెంపొందించడం వంటి చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే తెలంగాణ విమోచన దినోత్సవానికి ప్రతీకగా "స్టాట్యూ ఆఫ్ లిబరేషన్" వంటి స్మారక నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వంటి మహనీయుల పాత్రను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించి, జాతీయ జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్మరణ, చరిత్రపై సదస్సులు, విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించాలని నాయకులు సూచించారు. తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపడకుండా, నిజమైన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ ,బీజేపీ మండల సీనియర్ నాయకులు గుండా సురేష్, సంపత్, వల్లాల ప్రవీణ్, చింతల రాజేందర్, కింసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు మూడు నెలలుగా జీతాలు పెండింగ్

వెంటనే చెల్లించాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు బీఆర్ఎస్ నాయకుల వినతి

ఉప్పల్, సెప్టెంబర్ 11 ( మన మీ వార్త):



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బీఎల్ఓలకు) మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఉప్పల్ జోనల్ కమిషనర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) రాధిక గుప్తాను ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మృతుల ఓట్ల తొలగింపు, ఇంటింటి సర్వే తదితర ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు అందకపోవడం బాధాకరమని, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన జీతభత్యాలు చెల్లించాలని రాధిక గుప్తాను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, ముష్యం శ్రీనివాస్, అన్య బాలకృష్ణ, పూడూరు జితేందర్ రెడ్డి, అన్రెడ్డి కల్పనా రెడ్డి, నవీన్ చారి, చింతల నరసింహారెడ్డి, రోషన్, శ్రీకాంత్, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ద్వారా విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తా :ఎన్ఎస్ యుఐ

- జిల్లాఅధ్యక్షుడు అక్షయ గౌడ్

సెప్టెంబర్ 11 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని నూతన మెదక్ జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులుగా ఎన్నికైన చిట్యాల అక్షయ్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూతనను మెదక్ జిల్లాఎన్ఎస్ యుఐఅధ్యక్షునిగానియమించిన రాష్ట్రఅధ్యక్షుడు వెంకటస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రాజిరెడ్డికి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ఎన్ ఎస్ యుఐ జిల్లాబాధ్యతలను తనపై నమ్మకంతో అప్పగించడంతో పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పూర్తి సమయాన్ని కేటాయించి విద్యార్థుల సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ముందుంటానన్నారు.

## బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా.రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న

నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 11(మన మీ వార్త న్యూస్)



నిర్మల్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మెకు (టియుసిఐ) సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందని టీ యూ సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజన్న తెలిపారు. ఈ సందర్భంగా కే. రాజన్న మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటి విలీనాలు, ప్రైవేటీకరణ, కార్పొరేట్లకు అనుకూల విధానాలను అమలు చేస్తూ బ్యాంకింగ్ రంగాన్ని సామాన్య ప్రజలకు దూరం చేసే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా, సిబ్బందిపై పని భారాన్ని పెంచడం, ప్రజలకు అందాల్సిన బ్యాంకింగ్ సేవలను కుదించడం సరైన విధానం కాదన్నారు. ప్రజల పొదుపు సొమ్ముకు భద్రత కల్పిస్తూ, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, పేదలకు రుణాలు అందించడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాంటి బ్యాంకులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని, బ్యాంకుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్త బ్యాంకు సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు సంఘీభావం తెలిపి కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కే. రాజన్న పిలుపునిచ్చారు.

## ముదిరాజు ల ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసిన పోలీస్ లు

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 11(మన మీ వార్త న్యూస్)





మండలలోని పీచరా గ్రామ ముదిరాజుల హక్కుల సాధన కోసం ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో 11-09-2026 శుక్రవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ శాసనసభ ముట్టడి కి పిలుపునిచ్చారు. ముదిరాజులను బీసీ -ఏ లోకి చేర్చాలని, కార్పొరేషన్ కు రూ.1000 కోట్లు కేటాయించాలని, చేప పిల్లల పంపిణీలో అవినీతి అరికట్టాలని, రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలని,అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన లక్ష్మణ్ చందా ముదిరాజ్ నాయకుల ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించిన లక్ష్మణ్ చందా పోలీసులు అరెస్ట్ అయిన వారిలో ముదిరాజులు సురేష్, రాజేశ్వర్, వినేష్ ,శ్రీనివాస్, పోశెట్టి, రవి, రాజేందర్, సందీప్, ముదిరాజ్ సభ్యులు ఉన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

ఉప్పల్, సెప్టెంబర్ 11 ( మన మీ వార్త):



ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాలభైరవ స్వామిని కొలిచిన వారికి స్వామి వారి ఆశీస్సులు అందుతాయని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అమావాస్య సందర్భంగా కాల భైరవ స్వామి దేవాలయం వద్ద భక్తుల సందడి నెలకొంది.



## శ్రీ మహంకాళి రామ మందిరం ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

**-- పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి**

**హబ్సిగూడ, సెప్టెంబర్ 11 ( మన మీ వార్త):**





హబ్సిగూడ స్ట్రీట్ నంబర్--1లోని శ్రీ మహాకాళి రామమందిరం టెంపుల్‌లో అమావాస్య సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ మాజీ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో బద్దం మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ బాబురావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల ధర్మ పోరాట దీక్ష విజయవంతం



**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 11, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

కేంద్రం చేపడుతున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన అంశం లేకపోవడాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షకు పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పులాంగ్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ ప్రజలు బీసీల ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీ కులగణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఏదైతే క్యాబినెట్లో తీర్మానించి ఈరోజు వెనుకడుగు వేయడం సమంజసం కాదని, వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనలో బిసి కుల గణన అంశాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో వంద సంవత్సరాల క్రిందట బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన బీసీ కులగణన తర్వాత ఇప్పటి వరకు బీసీల కుల గణన చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్క జంతువు లెక్క ప్రభుత్వం దగ్గర ఉంది కానీ బీసీల లెక్క లేకపోవడం విచారకరమన్నారు. బీసీలు ఎంతమంది ఉన్నారు అనే అంశం తెలిస్తే ఎక్కడ తమ పీఠాలు కదిలిపోతాయోనని బీసీల కులగణనను ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. బిసి కుల జరిగిన రోజే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే బీసీ కులగణణ అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు, కొయ్యాడ శంకర్, శ్రీలత, బగ్గలి అజయ్, కొట్టూర్ చంద్రకాంత్, సాయి బసవ, అపర్ణ, సురేందర్, సదానంద్, గంగాధర్, ఆర్టీసీ శ్రీనివాస్, నరసయ్య, అనిల్, జయ, రుక్మిణి, నరేందర్, దారం భూమన్న, సత్యనారాయణ, అంకంరావు తదితర బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**- చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మీ అంతయ్య**

**చిట్యాల సెప్టెంబర్ 11 (మీవార్త)**



గ్రామ రైతులందరూ డిజిటల్ క్రాప్ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మీ అంతయ్య విజ్ఞప్తి చేశారు. గ్రామంలో 2026--27 వానాకాలం పంటల నమోదు కోసం డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభమైందని తెలిపారు. రైతులు తమ పంట పొలాల వద్ద సర్వేయర్‌ను కలిసి పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.
రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటలు, పంట రకాలను సర్వే సిబ్బందికి తెలియజేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. పంటల నమోదు ద్వారా పత్తి (సీసీఐ) వరి తదితర పంటలను కొనుగోలు చేసే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల చిట్యాల గ్రామంలోని రైతులందరూ తప్పనిసరిగా తమ పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకుని ప్రభుత్వ పంట కొనుగోలు ప్రక్రియను సద్వినియోగం చేసుకొని ఈ
ఈ క్రింది నెంబర్ ను 9701216793 సంప్రదించాలని సర్పంచ్ తౌటం లక్ష్మీ అత్తయ్య కోరారు.

## 108 అంబులెన్స్ వాహనం తనిఖీ

**చిట్యాల, సెప్టెంబర్11 (మీవార్త )**






టేకుమట్ల మండల108 అంబులెన్సు వాహనాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజునాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాలను మరియు మందులను పరిశీలించి అత్యవసర సమయంలో సకాలంలో స్పందించి రోగులకు మెరుగైన సేవలందించాలని మరియు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి బొమ్మ హరి ప్రసాద్ మరియు పైలట్ సత్యం పాల్గొన్నారు.

# స్పీకర్ కు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి...





**- ఎమ్మెల్సీ తాత మధుసూదన్ క్షమాపణ చెప్పి రాజీనామా చెయ్యాలని కాంగ్రెస్ నాయకుల నిరసన**

**చిట్యాల సెప్టెంబర్ 11 మీ వార్త**

శాసనసభ స్పీకర్ పై రాష్ట్రంలోని దళితుల పై అత్యంత హేయంగా, అవమానకరంగా, కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ క్షమాపణ చెప్పి రాజీనామా చెయ్యాలని. చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పార్టీ దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత జాతిని అవమాన పరిచేవిధంగా కులం పేరుతో దూషిస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కేటీఆర్ హరీష్ రావు పై చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత కేసీఅర్ వహించి తెలంగాణ దళిత జాతికి క్షమాపణ చెప్పి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు.. దళితులు ఎర్రవెల్లి ఫాంహౌస్ ముట్టడి చేస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేసి దళిత జాతిని అవమానం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు...తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నా అభివృద్ధిని, అందిస్తున్నా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సమావేశాలు జరుగుతున్నా సమయంలో చేస్తున్నా అరాచకాలు సిగ్గుచేటు అని అన్నారు..అసెంబ్లీ ఎన్నికలు జరిగి వెయ్యి రోజులు గడిచిన కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితం అయి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నారు అని అన్నారు.. అసత్యపు ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు...
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ సర్పంచులు బండి భగవాన్ కొడారి అశోక్ గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు నక్క భాస్కర్ మటికే సుజాత రవీందర్ జన్నె సురేష్ మాజీ సర్పంచులు చిలుకల రాయకోమురు కామిడి రత్నాకర్ రెడ్డి కొక్కుల సదానందం మన్నెం శ్రీనివాస్ చింతల స్వప్న సుమన్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ .గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి గోపగాని కొమురయ్యా మెరుగు సంపత్ .గుండ చందర్. నర్రా శివరామ కృష్ణ .బుర్ర లక్ష్మణ్ గౌడ్. గుర్రపు తిరుపతి. మద్దన నాగరాజు .కావాటి మల్లయ్య. చిలుముల మొగిలి. పోలోజు సంతోష్ .పర్లపల్లి కుమార్ .పింగిలి సతీష్ రెడ్డి. శ్రీపతి అశోక్ .కొర్రి సాంబశివుడు .పుల్ల సమ్మయ్య. సింగిశాల మోహన్ రావు. యూత్ కాంగ్రెస్ నాయకులులి దూడపాక సురేందర్. మేడిపల్లి శ్రీనివాస్. సర్వ శరత్ .ఈగల నాగరాజు. అల్లంరాజు .చింత నిప్పుల మధు .వెలగొండ చిరంజీవి. గోపగాని శివకృష్ణ. నీలేష్. మహేష్ .తదితరులు పాల్గొన్నారు....

# చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**- ప్రతిష్టించే విగ్రహాల ఎత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- మట్టి విగ్రహాల నిమజ్జనం చాలా సులువు**

**- తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను స్థానికంగానే నిమజ్జనానికి సహకరించాలి జిల్లా కలెక్టర్లు**

**మన మీ వార్త సెప్టెంబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**







నవరాత్రులు పూర్తి కాగానే వీలైనంత త్వరగాలివినాయకులను నిమజ్జనంకి తీసుకరావాలి ట్రాఫిక్ సమస్య తలేత్తకుండ ఉండేందుకు సహకరించండి. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నగరంలోని కాజీపేట బంధం చెరువు, హనుమకొండ సిద్దేశ్వర గుండం, చిన్న వడ్డేపల్లి, ఉర్సు చెరువుల వద్ద గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్, వరంగల్ హన్మకొండ జిల్లా కలెక్టర్లు
గణపతి విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.
శుక్రవారం నగరంలోని కాజీపేట బంధం చెరువు, హనుమకొండ సిద్దేశ్వర గుండం,చిన్న వడ్డే పల్లి, ఉర్సు చెరువుల వద్ద గణపతి నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్, కలెక్టర్ లు అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా చెరువులు, గుండం వద్ద ఎన్ని వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందో, గతంలో ఆయా ప్రాంతాల్లో ఎన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారని అధికారులను పోలీస్ కమిషనర్, కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.
నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత, మాట్లాడుతూ... గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
నిమజ్జన సమయంలో అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.
బంధం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
ప్రస్తుతం చెరువులు, గుండంలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున పెద్ద విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన తగిన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అన్నారు.
చెరువు కట్ట వద్ద అవసరమైన మేరకు చదును చేసే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.
నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లు బాగుండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
విగ్రహాల సంఖ్య, పరిమాణం, నిమజ్జనానికి అవసరమైన సౌకర్యాలపై ముందస్తు అంచనా వేసుకుని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.
నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.
తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను స్థానికం గానే నిమజ్జనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు నవరాత్రులు పూర్తి కాగానే... తొందరగా వినాయకులను కదిలించి...నిమజ్జనం కి తరలించాలన్నారు
ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రవికుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సామ్య నాయక్, సాగునీటిపారుదల శాఖ అధికారులు కిరణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ ఎంహెచ్వో డాక్టర్ రాజేష్, ఆర్అండ్‌బీ ఈఈ దేవిక చౌహన్, మైనింగ్ ఏడీ రామాచారి, కాజీపేట తహసీల్దార్ రాజు, ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ సత్యశారద





**మన మీ వార్త సెప్టెంబర్ద 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

పర్వతగిరి: మండలంలోని జమాల్‌పూర్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
గ్రామంలో భూముల రీ-సర్వే జరుగుతున్నా తీరును పరిశీలించి ఏ మేరకు పూర్తయింది, అధికారులు చేపడుతున్న చర్యలు, సర్వేలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే సందర్భంగా భూముల వివరాలు, సరిహద్దులు, హక్కులకు సంబంధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు, భూ యజమానులకు అవసరమైన సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. సర్వే వివరాల నమోదు, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా రీ-సర్వే పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అధికారులు సమన్వయంతో పనిచేసి రీ-సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ రీ సర్వే పరిశీలన లో వరంగల్ ఆర్డీవో సుమ, ఎడి సర్వే మరియు భూ రికార్డు అధికారి శ్రీనివాసులు, పర్వతగిరి తహసిల్దార్ వెంకట స్వామి తదితర సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు


printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో గీసుకొండ మండలం కోనాయమాకులలోని రైతు వేదికలో శుక్రవారం జిల్లా స్థాయి ఉద్యాన పంటల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులతో మాట్లాడారు. ఉద్యాన పంటల సాగు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పంటల ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందేలా అధికారులు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ సూచించారు.
రైతుల సందర్శనార్థం వివిధ స్టాల్ ఏర్పాటు చేయడమైనది.
ఆధునిక పరికరాల ఉపయోగం వాటిని ఉపయోగించే విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ అవగాహన సదస్సులో ఆర్డీవో సుమ,ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి నుండి మెదక్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలి

– మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



సెప్టెంబర్ 11 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

వెల్దుర్తి నుండి మెదక్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మెదక్ బిజెపి జిల్లా అధ్యక్షుడు వోల్టాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షుడు పాప గారి చిన్న రమేష్ గౌడ్ పలువురు బిజెపి నాయకులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు శుక్రవారం నాడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి వెల్దుర్తి రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని కనీసం టూ వీలర్ వెహికల్ కూడా వెళ్లడానికి రాకుండా పూర్తిగా గుంతలమయంతోపాటు అక్కడక్కడ పూర్తిగా శీలవస్థకు చేరుకుందని ఎంపీకి వివరించారు రోడ్డు నిర్మాణం చేయకపోతే యాక్సిడెంట్లు అవుతాయన్నారు త్వరలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీని కోరారు జిల్లా జీఎస్ సంఘసాని సురేష్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ ఆంజనేయులు మండల అధ్యక్షుడు రవి కౌన్సిలర్ నెంబర్ కొండలరావు అల్లిపూర్ సర్పంచ్ కుమార్ ఓబిసి జీఎస్ శ్రీనివాస్ గౌడ్ నగేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## .సహజ వ్యవసాయం, ఎరువుల బుకింగ్‌పై రైతులకు అవగాహన



కాసిపేట, సెప్టెంబరు 11: (మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలంలోని మాల్కేపల్లి, కొండాపూర్ గ్రామాల్లో రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎరువుల ముందస్తు బుకింగ్, డిజిటల్ పంటల నమోదు విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వరి పంటను పరిశీలించి సహజ వ్యవసాయం ప్రాధాన్యాన్ని రైతులకు వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి స్థానికంగా లభించే వనరులను వినియోగించుకోవాలని సూచించారు. దీనివల్ల నేల ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.
అవసరమైన ఎరువులను రైతులు ఎరువుల విక్రయ బుకింగ్ యాప్ ద్వారా ముందుగానే నమోదు చేసుకుని, అందుబాటులో ఉన్న విక్రయ కేంద్రాల నుంచి పొందే విధానాన్ని వివరించారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న డిజిటల్ పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు పొలాల్లో పంటల వివరాలను నమోదు చేస్తున్నందున రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు. పంట పేరు, సాగు చేసిన రకం, ఇతర వివరాలను సక్రమంగా తెలియజేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో పంటల కొనుగోలు, రైతులకు అందే వ్యవసాయ సేవలకు పంటల నమోదు ఎంతో కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగదీప్తి, రైతులు పాల్గొన్నారు.

# వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

– శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
– పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో నిర్వహించనున్న వినాయక చవితి మరియు విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయం తో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో వసంత, వరంగల్ ఆర్డీవో సుమ, హౌసింగ్ డీఈ మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తో సమీక్ష నిర్వహించనైనది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ .. నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాలు, విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, చెరువులు, జలాశయాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ శాఖతో ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఊరేగింపు మార్గాల్లో అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన చోట్ల తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జన సమయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ముఖ్యంగా చెరువులు, జలాశయాల వద్ద ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, యువత నీటిలోకి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించే విధంగా వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.
నిమజ్జనం అనంతరం వ్యర్థాలను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని, జల వనరులు కలుషితం కాకుండా సంబంధిత శాఖలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులతో ముందస్తుగా సమన్వయం చేసుకోవాలని, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన సమయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ గారిచే మట్టి గణపతుల పంపిణీ విగ్రహాల నిమజ్జన సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో మంటి వినాయక ప్రతిమలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా పంపిణీ చేశారు...
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మట్టి గణపతులను ఎక్కువ మొత్తం లో ఉపయోగించాలని, భక్తి భావం కలర్ ఫుల్ గణపతులలో కంటే పర్యావరణ పరిరక్షణ లో నేను సైతం అన్నట్లు గా ప్రతి ఒక్కరికి ఆలోచించాలన్నారు.
ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు,ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలే

– ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి

చిట్యాల సెప్టెంబర్ 11 (మీవార్త)

పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించి పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని చిట్యాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అన్నారు చిట్యాల మండల కేంద్రంలోని శుక్రవారం రోజున ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని ఉపాధ్యాయులు వివరించారు. సహజమైన మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలకు మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కుచనపల్లి శ్రీనివాస్, బిట్ల సరళాదేవి పర్యవేక్షణలో నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయమైన మట్టి వినాయక విగ్రహాలను తయారుచేశారు. ప్రతిభ కనబరిచి ఉత్తమ మట్టి వినాయక విగ్రహాలను రూపొందించిన విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయులు కుచనపల్లి శ్రీనివాస్ బహుమతులను అందజేసి అభినందించారు.




విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న హెచ్ఎం శ్రీరామ రఘుపతి

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి, కాలుష్యరహిత వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, బిట్ల సరళాదేవి, నీలిమారెడ్డి, కుచనపల్లి శ్రీనివాస్, సాంబారు రాంనారాయణ, విజయలక్ష్మి, కల్పన, బుర్ర సదయ్య, ఉస్మాన్ అలీ, మోరిశెట్టి సుజాత, గడ్డం శంకర్, సూదం సాంబమూర్తి, మౌనిక, లలిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఎన్.డి.ఎ,ఎన్ఏ సీడీఎస్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

– ప్రతి సెషన్ పరీక్షకు అరగంట ముందు గేట్లు మూసివేత
– పరీక్షలు రాసే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
– హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఈ నెల 13వ తేదీన ( ఆదివారం)నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ ఎగ్జామ్– 2, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ – 2 పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో అధికారులు సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్ డి ఎ, ఎన్ఏ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో పరీక్షలు జరిగే హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాలలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయం ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా గదుల నిర్వహణ, తాగునీటి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్డీఏ, నావల్ అకాడమీ పరీక్ష ఈనెల 13న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, అదేవిధంగా వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 నుండి 2:30



గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షలను అధికారులు సమన్వయంతో ప్రశాంతంగా, సజావుగా సాగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పరీక్షలు ఏర్పాట్లకు సంబంధించి కేంద్ర పరిశీలకులు ఉమేష్ మీనా, రాష్ట్ర పరిశీలకులు సురేష్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, మై భారత్ కోఆర్డినేటర్ భూక్య సంజీవ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, పింగిళి కళాశాల నుండి డాక్టర్ సుహాసిని, పోలీస్ శాఖ నుండి ఎస్సై ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ అలేఖ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ తల్లి... బిడ్డ ఆరోగ్యం గా ఉండేలా...

- జిల్లా స్థాయి 'పోషణ్ మేళా' వేడుకలు ఘనంగా నిర్వహణ
- సమతుల ఆహారం..సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం
- కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





మాత శిశు మరణాలను నివారించడంతో పాటు ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ప్రభు త్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి అన్నారు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ్ మాసః 2026' కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి 'పోషణ్ మేళా'ను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ , అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రవి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శేషాద్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కుడా చైర్ పర్సన్ గుండు సుధా రాణి మాట్లాడుతూ.... పోషణ అన్నది కేవలం ఆహారం ఇవ్వడమే కాదు భవిష్యత్ తరాన్ని తయారు చేయడం అని, ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని ఇది అందరి భాధ్యత అని అన్నారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ పోషకాహారాన్ని తమ రోజువారీ జీవనశైలిలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు . గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగా హన కల్పించాలని,గర్భిణులు, బాలింతలు పోషకా హారం తీసుకుంటే మాతా శిశువు మరణాలను తగ్గించవచ్చిని... పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమ పద్ధతుల్లో తీసుకుంటే మంచిదన్నారు



అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. పోషణ మాసం కార్యక్రమాలు జిల్లాలో అన్ని శాఖ ల సమన్వయం తో నిర్వహించుకోవాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ పోషణ స్థాయిని పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు పౌష్టికాహారం అందించడం తో పాటు.. దానిపై అవగహన కూడా కల్పించాలన్నారు ?ఈ కార్యక్రమం లో కుడా చైర్ పర్సన్, కలెక్టర్ గర్భిణులకు సంప్రదాయబద్ధంగా 'శ్రీమంతం' నిర్వహించి సీమంతపు సారెను అందజేశారు. అలాగే 7 నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో 'అన్నప్రాశన' ను కూడా జరిపించారు ?పోషణ్ మేళా ఆహార ప్రదర్శన: వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. వివిధ రకాల ఆహార సమూహాల (శ్రీశీ +శీశీబజాం) 'ఫుడ్ పిరమిడ్'ను ప్రదర్శించి, వాటి వల్ల కలిగే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ?బాలామృతం వంటకాలు: అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం 'బాలామృతం'తో తయారు చేసిన రకరకాల రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ విశ్వజ,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి,ఐసీడీఎస్, జఖజా, ఈూహా, ఆయుష్ ఖాళీ, జఖగూ లు పోషన్ అభియాన్ టీం , అంగన్వాడీ టీచర్స్, బెనిఫిషరీస్ పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్ యాప్‌తో రైతులకు తిప్పలు

- ముందస్తు సమాచారం లేక ఇబ్బందులు.. డీలర్ల వివరాలు కనిపించని పరిస్థితి

కాసిపేట, సెప్టెంబరు 11:

ఎరువుల బుకింగ్ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన కొత్త ఎఫ్ఎఫ్ఎస్ కేంద్ర యాప్ రైతులకు ఇబ్బందులు కలిగిస్తోందని కాసిపేట మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎరువుల బుకింగ్ సమయాన్ని వ్యవసాయశాఖ అధికారులు ముందుగానే వాట్సాప్ గ్రూపుల్లో తెలియజేసేవారని, దీంతో రైతులు సమయానికి సిద్ధమై బుకింగ్ చేసుకునేవారని పేర్కొంటున్నారు. ప్రస్తుతం మండలంలో ఏ డీలర్ వద్ద యూరియా అందుబాటులో ఉందో వ్యవసాయశాఖ అధికారులు వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం ఇస్తున్నప్పటికీ, ఆ సమాచారం అందిన కొంతసేపటికే ఎఫ్ఎఫ్ఎస్ కేంద్ర యాప్‌లో సంబంధిత డీలర్ పేరు కనిపించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు సమాచారం ఇచ్చినప్పటికీ బుకింగ్ చేసుకునే సమయానికి డీలర్ వివరాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు పలుమార్లు యాప్‌ను పరిశీలించాల్సి వస్తోందన్నారు. గతంలో ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 3 గంటలకు బుకింగ్ ప్రారంభమవుతుందని ముందుగానే సమాచారం అందడంతో రైతులు తమ పనులను సర్దుబాటు చేసుకుని బుకింగ్‌కు సిద్ధమయ్యేవారని రైతులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పుడు బుకింగ్ ప్రారంభమవుతుందో స్పష్టత లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

**మూడు, నాలుగు గంటల ముందే సమాచారం ఇవ్వాలి**

మండలంలో ఏ ప్రాంతంలోని డీలర్ వద్ద యూరియా అందుబాటులో ఉన్నా కనీసం మూడు, నాలుగు గంటల ముందుగానే వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం ఇవ్వాలని రైతులు వ్యవసాయశాఖ అధికారులను కోరుతున్నారు. ముందస్తు సమాచారం ఉంటే రైతులు తమకు అనుకూలమైన సమయాన్ని చూసుకుని బుకింగ్ చేసుకునేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. కొత్త విధానాన్ని రైతులకు సౌకర్యవంతంగా మార్చడంతో పాటు యాప్‌లో డీలర్ల వివరాలు సకాలంలో కనిపించేలా చర్యలు తీసుకోవాలని, యూరియా లభ్యతపై ముందస్తు సమాచారం అందించాలని రైతులు వ్యవసాయశాఖ అధికారులను కోరుతున్నారు.

# IFAT India 2026లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించిన GWMC కమిషనర్ టి. వెంకన్న

- మంచినీటి సరఫరా, ఘన వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- త్వరలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆధునిక పరిజ్ఞానం దోహదం

మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





వరంగల్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పరిశుభ్రంగా, పర్యావరణహితంగా, సుస్థిరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముంబైలో నిర్వహిస్తున్న ×ఖీూు ×అఱ్a 2026 మూడు రోజుల ప్రదర్శనలో చివరి రోజైన శు క్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని వివిధ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, మురుగునీటి శుద్ధి, సీవరేజ్ నిర్వహణ రంగాల్లో అందుబాటులోకి వచ్చిన నూతన విధానాలను ఆయన పరిశీలించారు. నీటి శుద్ధి, వ్యర్థాలు అరికట్టే సాంకేతికతలు, వ్యర్థాలను ఆధునిక పద్ధతుల్లో వేరు చేయడం, పునర్వినియోగం, మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించడం వంటి అంశాలపై సంబంధిత సంస్థల ప్రతినిధులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నగరంలో త్వరలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థకు ప్రదర్శనలో పరిశీలించిన ఆధునిక సీవరేజ్ సాంకేతికతలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. మురుగునీటిని సమర్థవంతంగా సేకరించి, శుద్ధి చేసి, అవసరాలకు అనుగుణంగా పునర్వినియోగించడం ద్వారా పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. యూజీడీ వ్యవస్థలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కూడా అత్యంత కీలకమైన అంశమని కమిషనర్ అన్నారు. గృహాల సెప్టిక్ ట్యాంకులు, ఇన్‌స్పెక్షన్ ఛాంబర్ల ఏర్పాటు విధానం, పైపుల అనుసంధానం, ప్రధాన పైప్‌లైన్లకు వాటిని అనుసంధానించే సాంకేతిక పద్ధతులను పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆస్ట్రల్, సిన్‌టెక్స్ వంటి పైపుల తయారీ సంస్థలు ప్రవేశపెట్టిన ఆధునిక సాంకేతిక విధానాలను కూడా అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో వరంగల్ నగర అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రయోజనకరమైన సాంకేతికతలను వినియోగించుకునే అంశంపై దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే బిల్డింగ్ యంత్రాల్లో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతికతతో కూడిన పరికరాల వినియోగం గురించి కూడా అవగాహన పొందినట్లు కమిషనర్ తెలిపారు. నగర పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. "×ఖీూు ×అఱ్a 2026లో పరిశీలించిన ఆధునిక సాంకేతికతలు భవిష్యత్ వరంగల్ నగర అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ముఖ్యంగా త్వరలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు ఈ ప్రదర్శనలో పొందిన అవగాహన దోహదపడుతుందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు, వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సాంకేతిక ఆధారిత నగర నిర్వహణకు జీడబ్ల్యుఎంసీ కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ఈ ప్రదర్శన అత్యాధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పనితీరు, వినియోగం, నగర అవసరాలకు అన్వయించే విధానాలను తెలుసుకునేందుకు మంచి అనుభవంగా నిలిచిందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం నుండి సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ ఫల్గుణ్ కుమార్, కరీంనగర్, ఖమ్మం, రామగుండం మున్సిపల్ కమిషనర్లు ప్రఫుల్ దేశాయ్, అభిషేక్ అగస్త్య, జల్ల అరుణ కుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదనానికి విశేష స్పందన

కూకట్పల్లి సెప్టెంబర్ 11( మన మీ వార్త )

కూకట్ పల్లి జోన్, అల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని దీనబంధు కాలనీ లోగల అమ్మవారి ఆలయంలో దాతల సహకారంతో స్థానిక సీనియర్ నేత వెంకటేశ్వర శెట్టి ఆధ్వర్యంలో అమావాస్య కు నిర్వహిస్తున్న అన్నదానానికి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆషాఢ మాసం అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి దేవ భూషనమ్, మీసవెంకయ్య చిరంజీవి మంగలి బస్వరాజు, చెరన్ చిన్నారావు, శేషు, అనీల్, శ్రీహరి, రేణు కుమార్, శ్రీను మహేష్ ఎం.శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఆర్‌పై ఉద్యోగులకు అవగాహన
## కాసిపేట-1 ఇంక్లైన్‌లో ప్రాక్టికల్ శిక్షణ



కాసిపేట, సెప్టెంబరు 11: (మన మీ వార్త మండల ప్రతినిధి)

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్)పై కాసిపేట-1 ఇంక్లైన్‌లో శుక్రవారం అవగాహన, ప్రాక్టికల్ ప్రదర్శన, చేతితో చేసే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెస్క్యూ మందమర్రి బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడి పరిస్థితిని గుర్తించడం, సీపీఆర్ ఎప్పుడు చేయాలి, ఛాతీపై ఒత్తిడి ఎలా చేయాలి, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలను రెస్క్యూ సిబ్బంది ప్రాక్టికల్‌గా వివరించారు. అనంతరం ఉద్యోగులు, అధికారులతో స్వయంగా సీపీఆర్ చేయిస్తూ చేతితో చేసే శిక్షణ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ డి. సతీష్ మాట్లాడుతూ.. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందేలోపు సకాలంలో సరైన సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి ప్రాణరక్షణ నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ బుక్య సుమన్, భద్రతాధికారి సురేష్, సంక్షేమాధికారి మీర్జా గౌస్ బేషన్, అండర్ మేనేజర్ రామనాకర్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ వి. రాజేందర్, ఓవర్‌మెన్ మురళి, ఇతర అధికారులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐని కలిసిన గౌడ సంఘం నేతలు



జయశంకర్ సెప్టెంబర్ 11 (మీవార్త)

భూపాలపల్లి ఎక్సైజ్ సీఐగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ .గౌడ సంఘం నేతలతో శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిళ్ల శ్రీనివాస్ గౌడ్. జిల్లా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్. నేరేడుపల్లి సర్పంచ్ శ్రీపతి తిరుపతి గౌడ్. మాజీ ఎంపీపీ తాళ్లపల్లి సురేందర్ గౌడ్. ముత్యాల రాజబాబు గౌడ్. తాళ్లపల్లి సదానందం. గౌడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి అశోక్ గౌడ్. ముత్యాల రోషన్ గౌడ్. బత్తిని సాయి గౌడ్. రామకృష్ణ గౌడ్ .తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ భద్రకాళి గుడి నుండి బండ్ ఐల్యాండ్ వరకు రోప్ వే నిర్మాణం ప్రి బిడ్డింగ్ సమావేశం లో వివిధ అంశాల పైన చర్చ జిల్లా కలెక్టర్



మన మీ వార్త సెప్టెంబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

చాహత్ బాజ్ పాయి జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ కూడా పరిధిలో మరో పర్యాటక అభివృద్ధి కి అడుగులు పడనున్నాయి భద్రకాళి గుడి నుండి చెరువు ఐ లాండ్ వరకు బండ్ కనెక్టివిటీ తో రోప్ వే నిర్మాణం చేపట్టనున్నారు ఇందుకు సంబంధించిన ప్రీ బిడ్డింగ్ సమావేశం శు క్రవారం జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి అధ్యక్షతన కుడా కార్యాలయం లో సమావేశం జరిగింది .బిడ్డింగ్ దాఖలు చేసేందుకు అదాని, ఉష బ్రేక్ఓవర్, జూన్కా,గజానన కంపెనీ లు ముందుకు వచ్చాయి ఈ నేపథ్యంలో....కంపెనీ ప్రతినిధులతో రోప్ వే నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్, కుడా అధికారులు, కంపెనీ ప్రతినిధులు చర్చించారు ఈ సమావేశం లో కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ అగ్రనేతలతో పట్నం అవినాష్‌రెడ్డి భేటీ

**కేటీఆర్, హరీశ్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ**



శంకర్‌పల్లి :- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. చందనవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి కేటీఆర్, హరీశ్‌రావులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు.

# కెసిఆర్ వచ్చాక తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారింది

(మన మీ వార్త న్యూస్): సెప్టెంబర్ 11, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుండేదని కెసిఆర్ వచ్చాక రాష్ట్రమును అప్పుల తెలంగాణగా మార్చారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్ విమర్శలు చేశారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాకుండా ప్రజాధనం వృధా చేసున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటి వరకు దాదాపు 24కోట్లు ఖర్చు చేసారని, కేవలం 1000రోజుల్లో 3రోజులు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం మనకు సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులను కడ్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ఇవి ప్రతి పక్ష నాయకులకు కనపడట్లేదా అని ప్రశ్నించారు? తెలంగాణలో ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలకు కెసిఆర్ గురించి బీఆర్ఎస్ గురించి తెలిసేలా కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు. 1000రోజుల పాలనను అసెంబ్లీలో చర్చిస్తారానే ఉద్దేశ్యంతో కేటీఆర్, హరీష్ రావ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ముందు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించరని, స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, మహిళా పోలీసుల ముందు చొక్కాలు విప్పి నీచంగా ప్రవర్ధించరాని, ఇటువంటి వాటిని తెలంగాణ సమాజం క్షమించదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితమ్మ, సునీత లక్ష్మరెడ్డి, కోవా లక్ష్మి లను అడ్డం పెట్టుకొని బిఆర్ ఎస్ డ్రామాలు చేస్తుందని, వీళ్ళు ఒక్కపుడు కాంగ్రెస్ పార్టీలో అధికారం అనుభవించి కారు పార్టి లోకి వెళ్లారని, ఇప్పటికయినా వీళ్ళు గులాబి





పార్టి మాయలో పడి తెలంగాణ ప్రజలకు మోసం చేయకుండా ఉండాలని తెలిపారు.రాష్ట్రలో అనేక సార్లు బిఆర్ఎస్ పార్టీ దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తూనే ఉందని, అ పార్టీకి దళితులు తగిన గుణ పాఠం చెబుతారన్నారు.
ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి మాట్లాడ్తూ మా ప్రభుత్వం వచ్చి సుమారు 1000రోజులు పూర్తి అయినది.దాంట్లో భాగంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏదైతే వాగ్దానాలు చేసామో అవి తుచా తప్పకుండ అమలు చేసాం.మరి ఫార్మ్ హౌస్ లో పడుకున్న కెసిఆర్ మా పార్టీ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకంగా నినాదాలు, ధర్నాలు చేయండి అని పిలుపునివ్వడం అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో కెసిఆర్ సూచనల మేరకు ఒక పక్కన అల్లుడు, కుమారుడు వారి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలిసి మన స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం, మహిళల ముందు చొక్కాలు విప్పుకొని అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి , తాత మధు లపై సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.స్పీకర్ ని అవమానించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. కెసిఆర్ ని నిద్రలేపెందుకు మా నాయకులు నర్సారెడ్డి 1000డప్పులతో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆ ప్రదేశంను పసుపు నీళ్లతో శుభ్రం చేయడం దొరల అహంకారని తెలియజేస్తుందని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కి రాష్ట్రలో పుట్టగతులు ఉండవని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరత్, రత్నాకర్ గౌడ్, గాదారి గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ గౌడ్, బున్నే రవిందర్, జిల్లా ౹ా సెల్ అధ్యక్షులు యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, ౦ఎ సెల్ అధ్యక్షులు లింగం, ఫిషిరీస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి భక్త వత్సలం, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, పోల ఉషా, స్వప్న, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, రఘు, సాయికుమార్, గణేష్, సుభాష్, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై రేగొండ పోలీసుల కఠిన చర్యలు తీసుకుంటాం

పరకాల ప్రతినిధి మన మీ వార్త



భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూపిరెడ్డిపల్లి గ్రామ శివారులో, మానేరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కొండమల్ల సురేందర్, సన్నాఫ్ రాములు, దమ్మన్నపేట్కు చెందిన ట్రాక్టర్ ను రేగొండ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.
అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై రేగొండ పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేగొండ ఎస్సై డి..సుధాకర్ హెచ్చరించారు.

## క్రీడల్లో శివ్వంపేట విద్యార్థుల సత్తా



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (11):

ఎస్జీఎఫ్ క్రీడల మండల స్థాయి పోటీల్లో శివ్వంపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఖోఖో జూనియర్,సీనియర్ బాలుర విభాగంలో విజేతలుగా నిలిచారు. అలాగే వాలీబాల్ సీనియర్ బాలుర విభాగంలోనూ విజయం సాధించారు. దీంతో పాఠశాల విద్యార్థులు మొత్తం మూడు కప్పులు సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలచంద్రం,పిఈటి చంద్రమోహన్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన చక్రు సర్, రాధాబాయి మేడం, పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

**చిట్యాల సెప్టెంబర్ 11 (మీవార్త)** :చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నెల క్రితం జరిగిన వెహికల్ చెకింగ్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దకి జైలు శిక్ష ఖరారైంది. చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్లో రీడింగ్ 550 దాటడం వలన వీరిని జైలుకు పంపడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి మెజిస్ట్రేట్ దిలీప్ కుమార్ ఈ తీర్పు వెలువరించారు.
1: జన్నుతుల కుమార్, తండ్రి: రాజిరెడ్డి (వయస్సు: 35 సంవత్సరాలు, నివాసం: పాఠశాలపల్లె, కరీంనగరు: బొట్ల ప్రేమ్ చంద్, తండ్రి: రమేష్ (వయస్సు: 23 సంవత్సరాలు, నివాసం: గాంధీనగర్, జడల్ పేట్).
ఈ ఇద్దరు నిందితులకు 2 రోజులు సాధారణ జైలు శిక్ష ఒక్కొక్కరికి రూ. 2100/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. నిందితులు జరిమానా చెల్లించడంతో, వారిని పరకాల సబ్ జైలుకు తరలించడానికి కోర్టు వారెంట్ జారీ చేసింది. ఈ విషయాన్ని కోర్టు పీసీ ఎస్. సతీష్ మరియు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ మీడియాకు వివరించారు.
ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని చిట్యాల ఎస్ఐ సతీష్ హెచ్చరించారు.

## వెల్దుర్తి మండలానికి 10,322 స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీతాసిల్దార్ విజయలక్ష్మి



సెప్టెంబర్ 11 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి :

వెల్దుర్తి మండలానికి 10,322 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చాయని, అందులో భాగంగానే మండల కేంద్రం తో పాటు దామరంచ, కుకునూర్ గ్రామాల్లో శుక్రవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డును తాసిల్దార్ విజయలక్ష్మి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ దామరంచ సర్పంచ్ నాగమణి విట్టల్ గౌడ్ ఆధ్వర్యంలో 500 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వెల్దుర్తి మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను గ్రామపంచాయతీలో సెక్రెటరీ బిఎల్వోల వద్ద ఉన్నాయన్నారు. రేషన్ కార్డు దారులు సంబంధిత గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంప్రదించి స్మార్ట్ రేషన్ కార్డును పొందాలని తహసిల్దార్ సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ కార్డులను పోగొట్టుకోకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు..

# వనపర్తి డిపో ఆర్టీసీ పెట్రోల్ బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం







- చమురు, గ్యాస్, విద్యుత్ ప్రమాదాలపై, సిబ్బంది అప్రమత్తతే అగ్ని ప్రమాదాలకు తొలి రక్షణ
- పెట్రోల్ బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాద నివారణపై శిక్షణ
- మంటలు చెలరేగకముందే జాగ్రత్తలు పాటించాలి
- అగ్ని ప్రమాదాన్ని నివారించడమే లక్ష్యం,ఫైర్ సిబ్బంది పిలుపు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్: వనపర్తి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్టీసీ--హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం అగ్ని ప్రమాద భద్రత, నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. పెట్రోల్, డీజిల్ వంటి మండే ఇంధనాలు ఉండే పెట్రోల్ బంకుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని ఫైర్ సిబ్బంది సూచించారు. విద్యుత్ పరికరాలు, ఇంధన నిల్వలు, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రమాదం సంభవించిన తర్వాత స్పందించడం కంటే. ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్కు మంటలు అంటుకున్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, విద్యుత్ షార్ట్సర్క్యూట్ వల్ల ఏర్పడే మంటలను ఎలా నియంత్రించాలి, ఆయిల్కు మంటలు అంటుకున్నప్పుడు ఎలాంటి అగ్నిమాపక పరికరాలను ఉపయోగించాలి అనే అంశాలను ఫైర్ సిబ్బంది వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో భయాందోళనలకు గురికాకుండా, ముందుగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అనంతరం అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలను సరైన పద్ధతిలో ఉపయోగించాలని సూచించారు.అగ్నిమాపక పరికరాలు బంక్లో అందుబాటులో ఉంచడం మాత్రమే కాకుండా. వాటిని అత్యవసర సమయంలో ఎలా ఉపయోగించాలో ప్రతి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని ఫైర్ సిబ్బంది తెలిపారు. పెట్రోల్ బంక్లో భద్రతా ప్రమాణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, సిబ్బందికి నిరంతరం శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.

**ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ...**

పెట్రోల్ బంక్లో పనిచేసే సిబ్బంది అగ్ని ప్రమాదాల విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలి అనే అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ముందస్తు జాగ్రత్తలతోనే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎండి గౌస్ పాషా, ఫైర్ ఫైటర్లు ఎం. మల్లేష్, ఉదయ్ కుమార్, అశోక్ రెడ్డి, హోంగార్డ్ డ్రైవర్ కె. జైపాల్ రెడ్డి , ఆర్టీసీ అధికారులు, పెట్రోల్ బంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# భక్తిశ్రద్ధలతో పొలాల అమావాస్య

- అలంకరించిన బసవన్నలకు ప్రత్యేక పూజలు.. గ్రామాల్లో సందడి

కాసిపేట, సెప్టెంబరు 11: (మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలంలోని ఆదివాసీ గిరిజన రైతులు పొలాల అమావాస్య పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వ్యవసాయంలో తమకు అండగా నిలిచే ఎడ్లను బసవన్నలుగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సాలెగూడలో రైతులు ఉదయాన్నే తమ ఎడ్లను సమీపంలోని వాగుల్లో శుభ్రంగా కడిగారు. అనంతరం ఎడ్లను రంగురంగుల వస్త్రాలు, పూలదండలు, గజ్జెలతో అందంగా అలంకరించి బసవన్నలకు ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు.

**- ఎడ్లతో ఆలయాల చుట్టూ ఊరేగింపు**



పొలాల అమావాస్య సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంజనేయస్వామి ఆలయాల ఆవరణలో రైతులు తమ ఎడ్లతో ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు. ఎడ్లను అందంగా ముస్తాబు చేసి ఆలయాల వద్దకు తీసుకువచ్చి పూజలు చేయడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, రైతులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.వ్యవసాయ పనుల్లో రైతులకు తోడుగా నిలిచే ఎడ్లను గౌరవించడం ఈ పండుగ ప్రత్యేకత. విత్తనాలు వేయడం నుంచి దుక్కి దున్నడం వరకు వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే పశువుల పట్ల కృతజ్ఞతను చాటుతూ రైతులు ఈ వేడుకలను నిర్వహిస్తారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా రైతులు ప్రార్థించారు.

**సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు**

ఆధునిక వ్యవసాయ పద్ధతులు అందుబాటులోకి వచ్చినప్పటికీ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను ఆదివాసీ రైతులు కొనసాగిస్తూ పండుగను నిర్వహించడం విశేషం. గ్రామీణ జీవన విధానంలో పశుసంపదకు ఉన్న ప్రాధాన్యాన్ని ఈ వేడుకలు చాటుతున్నాయని పలువురు పేర్కొన్నారు.
పొలాల అమావాస్య అనంతరం గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా నిర్వహించే 'బడగ' పండుగకు కూడా గ్రామస్థులు ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ సందడి కొనసాగుతోంది.

## రైతులు పంట నమోదు తప్పక చేయించుకోవాలి




**- పొలాల వద్ద అందుబాటులో ఉండి సరైన వివరాలు అందించాలి**

**చేవెళ్ల** :- ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించి, రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్తో పాటు ఇతర వివరాలను నమోదు చేయనున్నట్లు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు తెలిపారు. పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేయనున్నందున రైతులు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చిన సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సాగు చేసిన పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు -- 9553009613ను సంప్రదించవచ్చు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు బీజేపీ డిమాండ్

- ప్రభుత్వ భూములను కాపాడాలి అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలను అడ్డుకోవాలి

పరకాల ప్రతినిధి మన మీవారు

హనంకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పరకాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా కుక్కల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పరకాల పట్టణంలోని హనుమకొండ రోడ్డుకు ఆనుకుని ఉన్న సుమారు 7 గుంటల ప్రభుత్వ స్థలం, సర్వే నంబర్ 950లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.
ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించే అవకాశం ఉన్నందున, అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ భూమి హద్దులను గుర్తించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజలందరికీ చెందుతాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే సర్వే నంబర్ 950కు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించాలని, అవసరమైన చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, "ప్రభుత్వ భూమి ఆక్రమణ నిషేధం" అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.
ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు బీజేపీ తరఫున ప్రజలతో కలిసి ప్రజా పోరాటం చేపడతామని కుక్కల విజయ్ కుమార్ హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షులు గాజుల నిరంజన్, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
కుక్కల విజయ్ కుమార్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 15వ వార్డు బీజేపీ కౌన్సిలర్

# శుద్ధి చేయాల్సింది నేలను కాదు..

- ఇంకా మిగిలిపోయిన అంటరానితనం ఆలోచనలను శుద్ధిచేయాలి.
- దళిత బిడ్డల అడుగు పడితే, దొర ఘడి మైలపడ్డదా, సూదనబోయిన. ఓంప్రకాష్..
- కాంగ్రెస్ పార్టీ గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు..
- బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు

పరకాల ప్రతినిధి మన మీ వార్త

దళితులు నడిచిన రోడ్డును పసుపునీళ్లతో శుద్ధిచేయడం పై భూపాలపల్లి జయశంకర్ జిల్లా గోరికొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూదనబోయిన. ఓంప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం గోరికొత్తపల్లి మండలకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం సమావేశాల్లో భాగంగా నిండు అసెంబ్లీలో జరిగిన ఒక సంఘటన యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దళిత సహోదరులు ఆలోచించి ఒక తెలంగాణ రాష్ట్రంలో దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ గారిని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తల్లిని దూషిస్తూ ఇష్టారాజ్యంగా మాటలు పేలినారు ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా, దళిత నాయకులుగా ఉన్న ఎస్సీ వర్గాల నేతలు కెసిఆర్ ఫామ్ హౌస్ వైపు వస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేస్తారా? ఇదికదా మీ అసలు రంగు!.. అధికారంలో ఉన్నప్పుడు దళిత సమాజానికి 'దళిత బంధు' పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పి, తీరా ప్రతిపక్షంలోకి రాగానే మీ ఫామ్ హౌస్ సరిహద్దులకు దళితులు వస్తే మైలపడిపోయినట్లు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం మీ అహంకారానికి, రాచరిక మనస్తత్వానికి అద్దం పడుతోంది.దళితులంటే మీకు అంత చులకనా?.. కెసిఆర్ ఫామ్ హౌస్ ఏమైనా పవిత్ర దేవాలయమా? అక్కడ దళిత నాయకులు వెళ్తే శుద్ధి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?..
ఇది కేవలం ఆ నాయకులకు జరిగిన అవమానం మాత్రమే కాదు, మొత్తం దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది ఇందుకే!..
దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ గారిని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇష్టా రాజ్యంగా మాటలు పేలిన సందర్భంగాఆ అంశం లోనే భాగంగా దళిత సహోదరులకు కోపం వచ్చి తెలంగాణ రాష్ట్రంలో దళిత సహోదరులందరూ ఏకమై దొర కెసిఆర్ ఫామ్ హౌస్ వద్దకు వెళ్లి దళిత జాతికి గుర్తింపు తెచ్చిన ఆ దప్పులతోని నిరసన తెలియజేసినారు దళిత సహోదరులు అది అయిపోయిందో లేదో నిరసన ఒక్కు కొవ్వెక్కి దళితులు అంటే అంత చిన్న చూపా దళితులు నడిచిన రోడ్డును పసుపు నీళ్లతో పాల ప్యాకెట్లతో శుద్ధిచేసి దళితుల్ని ఇంకా అవమానపరిచినారు
ఈ కొవ్వు ఎక్కిన దొరలు ఉన్నంతకాలం దళితులపై వీళ్ళ పెత్తనం ఎప్పుడు ఆగుతుంది
యావత్ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి అని కాంగ్రెస్ పార్టీ గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు సూదనబోయిన ఓంప్రకాష్ తెలియజేశారు..
ఇట్టి కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు

- రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ పున్నం రవి ఆధ్వర్యంలో ధర్నా
భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం రాజకీయ కక్షలు కాదు
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం. అశాంతి కాదు అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.
అవమానం కాదు ప్రతి వర్గానికి గౌరవమే కాంగ్రెస్ విధానం
- బీఆర్ఎస్ రాజకీయ కుట్రలకు ప్రజాస్వామ్య పద్ధతిలో దీటైన సమాధానం

పరకాల ప్రతినిధి మన మీ వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ , భూపాలపల్లి శాసనసభ్యులు, భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గౌరవమీగండ్ర సత్యనారాయణ రావు గారు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో పరకాల భూపాలపల్లి రహదారిపై ఇందిరా గాంధీ కూడలి వద్ద ధర్నా--నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పున్నం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై చర్చిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న వేళ, బి ఆర్ ఎస్ నాయకులు రాజకీయంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు అసెంబ్లీని వేదికగా చేసుకుని అనవసర రాద్ధాంతానికి పాల్పడుతున్నారని,ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై మరింత ఎక్కువగా ఉంటుందని, సభా నియమాలను ఉల్లంఘిస్తూ వ్యవహరించడం, స్పీకర్ పదవిని అవమానించే విధంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పున్నం రవి పేర్కొన్నారు.
అదేవిధంగా, రాజకీయ విమర్శలు వ్యక్తిగత దూషణల స్థాయికి చేరడం, ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఘర్షణాత్మక రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడం బీఆర్ఎస్ రాజకీయ వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తోందని
ముఖ్యంగా బి ఆర్ ఎస్ పార్టీ దళితుల పై వ్యతిరేక అవమాన చర్యలు దళిత సంబంధిత వర్గాల సమగ్రంగా స్పందించాలని,సామాజిక వివక్షకు తావులేని సమాజ నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ,బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించకుండా రాజకీయ ఉద్రిక్తతలకు కారణమయ్యే విధానాలను విడనాడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్నం రవి డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా భూపాలపల్లి--పరకాల ప్రధాన రహదారిపై రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని నినదించారు ఈ ధర్నా కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ కిష్టయ్య,ఉమ్మడి రేగొండ మండల మాజీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కోడవటంచ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, రేగొండ గ్రామ సర్పంచ్ వాగరాశి మౌనిక- అంజి, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు పట్టెం శంకర్, మైస బిక్షపతి, కట్టంగూరు మనోహర్ రెడ్డి, కోలెపాక సాంబయ్య, మేకల రవికుమార్, తిరుమలగిరి సర్పంచ్ సుదర్శన్, ముదతనపల్లి శంకరయ్య, మల్లారెడ్డి, కాటం సాదయ్య, జున్నుసదయ, పున్నం సాయి, జంగేటి సుధాకర్, తాడం తిరుపతి, జీవన్,సురేష్, వీరు, కేసిరెడ్డి సబిత, ప్రతాపరెడ్డి, మొగిలి, తిరుపతి, బండి శ్రీనివాస్, గుర్రాల వెంకటరెడ్డి, ఆకుల రఘు, మాటూరు తిరుపతి, దాసరి నారాయణరెడ్డి, నిమ్మల విజేందర్,రోంటాల వెంకటస్వామి, మోరె కుమార్ , యువజన నాయకులు,మరియు రంగయ్య పల్లె గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మురాజ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..



## కానిస్టేబుల్ కుటుంబానికి 4.21 లక్షల ఆర్థిక సాయం: అందజేసిన ఎస్పి

శివ్వంపేట మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ (11):

ఇటీవల శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిపాల్ కుటుంబానికి తోటి ఉద్యోగులు, బ్యాచ్‌మేట్స్,పోలీసు అధికారులు అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మెదక్ లో ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా మైపాల్ కుటుంబ సభ్యులకు రూ.3,21లక్షల సాయాన్ని,అదేవిధంగా శివ్వంపేట పోలీస్‌స్టేషన్ సిబ్బంది తరఫున మరో 1లక్ష దీంతో మొత్తం రూ.4,21లక్షల చెక్కును మైపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్, శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## జనగామ ఆయుష్ వైద్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మన మీ వార్త సెప్టెంబర్11వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుష్ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, జిల్లాలోని ప్రభుత్వ ఆయుష్ డిస్పెన్సరీల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆయుష్ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.



జిల్లాలోని ఆయుష్ డిస్పెన్సరీల మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే జనగామ, ఘన్‌పూర్ (స్టేషన్) మున్సిపాలిటీలలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆయుష్ వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి డా. వాణి శ్రీ, జిల్లా ఆయుష్ కో-ఆర్డినేటర్ డా. మమత, ఆయుష్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పర్యావరణహిత మట్టి గణపతి ప్రతిమల పంపిణీ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్

మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించి నీటి మూలాలను, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్, రసాయన విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి శ్రీజ, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది!



మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ పాలిటెక్నిక్ కాలేజీలో జీఓ నంబర్ 97ను అమలు చేయకూడదని, కాలేజీని ప్రైవేట్ మోడల్‌లోకి తీసుకెళ్లకూడదని, విద్యార్థులను కార్మికులుగా పరిగణించకూడదని డిమాండ్ చేస్తూ విద్యార్థులు వరుసగా నిరసనలు, నిరాహార దీక్షలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఈరోజు వరంగల్ మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు విద్యార్థుల నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, వారి పోరాటానికి బలమైన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గారు మాట్లాడుతూ... "విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా వారికి అండగా నిలబడి ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటాను. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు... విద్యార్థుల పక్షాన పోరాటం కొనసాగిస్తాం! జై తెలంగాణ! జై బీఆర్ఎస్!

## మట్టి విగ్రహాల తయారీపై విద్యార్థులకు అవగాహన

శివ్వంపేట మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ (11)



:పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు.

# ఆడుకుంటూ నాణెం మింగిన ఆరేళ్ల బాలుడు

- ఎండోస్కోపీతో సురక్షితంగా బయటకు తీసిన వైద్యులు నవీన్ ఆడెపు

మంచిర్యాల, సెప్టెంబర్ 11( మన మీ వార్త జిల్లా ప్రతినిది)

ఆడుకుంటూ నోట్లో పెట్టుకున్న ఐదు రూపాయల నాణెం మింగడంతో ఆరేళ్ల బాలుడు తీవ్ర ఇబ్బందికి గురైన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది. డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం కోటపల్లి మండలం పిన్నారం గ్రామానికి చెందిన శివ అనే ఆరేళ్ల బాలుడు అనుకోకుండా రూ.5 నాణెం మింగాడు.



పిల్లల పట్ల తండ్రికి సూచనలు చేస్తున్న డాక్టర్ నవీన్ అడెపు



బాలుడు కడుపులో నుండి తొలగించిన 5 రూ.. నాణెం

నాణెం బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే బాలుడిని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్కు తీసుకెళ్లి వైద్యులు డాక్టర్ నవీన్ ఆడెపును సంప్రదించారు. పరిస్థితిని పరిశీలించిన డాక్టర్ నవీన్ ఎండోస్కోపీ ద్వారా బాలుడి కడుపులో చిక్కుకున్న నాణాన్ని విజయవంతంగా బయటకు తీశారు. నాణెం సురక్షితంగా బయటకు రావడంతో బాలుడి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వైద్యుల చొరవతో ప్రమాదకర పరిస్థితి తప్పడంతో కుటుంబ సభ్యులు డాక్టర్ నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఆడుకునే సమయంలో నాణేలు, చిన్న వస్తువులు నోట్లో పెట్టుకోకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

- శ్రీ చైతన్య స్కూల్‌లో నాయకత్వ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం

మీ వార్త సెప్టెంబర్ 11 సూర్యపేట జిల్లా ప్రతినిధి




సూర్యాపేట జిల్లా కేంద్రం... విద్యానగర్ లో గల శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలోనే వారికి వివిధ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పాఠశాల యాజమాన్యం పేర్కొంది. శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో నూతన విద్యార్థి నాయకత్వ బృందం బాధ్యతలు స్వీకరించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేసి, వారి బాధ్యతలను వివరించారు. విద్యార్థి నాయకులు పాఠశాలలో క్రమశిక్షణను పాటిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ ప్రతినిధులు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలోనే నాయకత్వ బాధ్యతలను స్వీకరించడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగవచ్చని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏటీఎం సిహెచ్ జయప్రకాష్ , కోఆర్డినేటర్ ఎల్ వెంకటేశ్వర్లు , ప్రిన్సిపల్ పి శ్రీకాంత్ , జోనల్ పిఈటి ఉపేందర్ , డీన్ నాగమల్లేశ్వరరావు , ఐపీఎల్ ఇంచార్జ్ నాగేశ్వరరావు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు నూతన నాయకత్వ బృందాన్ని అభినందించారు.

## బీసీల హక్కుల పరిరక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలి:

గుజ్జ సత్యం

స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకై డిమాండ్

బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్‌కు వినతిపత్రం అందజేత



**హైదరాబాద్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, రంగు బాలలక్ష్మిలను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీల ప్రధాన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై శాస్త్రీయ గణాంకాలు సేకరించేందుకు సమగ్ర కులగణన చేపట్టాలని, తద్వారా పటిష్ఠమైన సంక్షేమ విధానాలకు రూపకల్పన చేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ విద్యార్థుల కోసం హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని, ఉన్నత విద్య, పోటీ పరీక్షల ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు అవసరం బీసీ కార్పొరేషన్లకు తగినంత బడ్జెట్ కేటాయించి, స్వయం ఉపాధి రుణాలు, సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. బీసీ యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సూచించారు. అలాగే నాయిబ్రాహ్మణ, రజక, వడ్డెర, కుమ్మరి, కమ్మరి, మేదర, గౌడ, చేనేత తదితర సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించాలన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాల (ఎంబీసీ) అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం దక్కేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు జీవీఆర్, గడ్డం నరేష్, ఇందారపు సాయి కుమార్, అజయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక దందా...పోలీసులను చూసి ట్రాక్టర్ వదిలి పరార్!

- బీట్ పోలీసులకు చిక్కిన అక్రమ ఇసుక ట్రాక్టర్
- వల్లభాపూర్ స్టేజ్ వద్ద ఇసుక ట్రాక్టర్ పట్టివేత
- ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం
- డ్రైవర్ కోసం గాలింపు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- పానగల్ ఎస్సై కురుమయ్య

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 మీ వార్త :

**పాన్‌గల్ మండలం న్యూస్ :** అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పాన్‌గల్ పోలీసులు పట్టుకున్నారు. మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామం వల్లభాపూర్ స్టేజ్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఎస్సై కుర్మయ్య తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 10న సాయంత్రం కానిస్టేబుళ్లు ఎల్లస్వామి, బాలరాజు వల్లభాపూర్ స్టేజ్ వద్ద బీట్ డ్యూటీలో ఉన్నారు. అదే సమయంలో వల్లభాపూర్ గ్రామం వైపు నుంచి ఇసుక లోడ్‌తో ఓ ట్రాక్టర్ రావడాన్ని వారు గుర్తించారు. పోలీసులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు.దీంతో పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా ట్రాలీలో పూర్తిగా ఇసుక లోడ్ చేసి ఉంది. ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు, రవాణా పత్రాలు లభించలేదని పోలీసులు తెలిపారు. అనంతరం ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.విచారణలో ట్రాక్టర్ డ్రైవర్‌గా గణేష్, వీపనగండ్ల మండలం తూంకుంట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇసుక ఎక్కడి నుంచి తరలిస్తున్నారు, ఎక్కడికి తీసుకెళున్నారు, ఈ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు...




# ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ సద్వినియోగం చేసుకోవాలి






- చిట్యాల తాహసిల్దార్ వసంతరావు

**చిట్యాల సెప్టెంబర్ 11 (మీవార్త) :**చిట్యాల మండలం కైలాపూర్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 108 లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ వసంతారావు హాజరయ్యారు భాగంగా 2002 ఓటర్ జాబితాలో పేర్లు లేని వారికి నోటీసులు జారీ కావడంతో వారు సమర్పించిన ఆధార పత్రాలను అధికారులు పరిశీలించారు ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వసంతరావు కోరారు ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ . గ్రామ సర్పంచ్ కోదారి ఓదెలు. పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గౌడ్. జూనియర్ అసిస్టెంట్ శశి. ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాలకవర్గ సభ్యులు బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యపై వెంటనే స్పందన, కౌన్సిలర్ చొరవతో విద్యుత్ కష్టాలకు చెక్







- పగిలిన స్తంభాల స్థానంలో కొత్తవి,వేలాడుతున్న వైర్లకు విముక్తి
- విద్యుత్ వైర్ల కింద బిక్కుబిక్కు మంటు ఉన్న ప్రజల సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్
- 23వ వార్డుపై ప్రత్యేక దృష్టి, విద్యుత్ సమస్యలకు పరిష్కారం కౌన్సిలర్
- పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు
- మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన
- మట్టి గణపతినే పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదాం
- వార్డులో ప్రజా సేవతో పాటు పర్యావరణ సందేశం
- విద్యుత్ సమస్య పరిష్కారం...మట్టి గణేశ్‌ల పంపిణీ
- 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ)

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 మీ వార్త

**వనపర్తి టౌన్ న్యూస్ :** 23వ వార్డులో విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ చొరవతో ఊరట లభించింది. వార్డులో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని, కొన్ని స్తంభాలు పాడైపోయి ప్రమాదకరంగా మారాయని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్షం పడిన సమయంలో పరిస్థితి భయానకంగా ఉంటోందని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజలు సమస్యను తెలియజేసిన వెంటనే కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వార్డులో కొత్త విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీంతో చాలాకాలంగా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

**పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశ్‌లను పంపిణీ చేసిన కౌన్సిలర్**

ఇదే సమయంలో 23వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ సూచించారు. ఇందులో భాగంగా మట్టి గణేశ్ విగ్రహాలను అంగన్‌వాడీ టీచర్‌కు అందజేశారు.మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్, రాము, శ్రీను, రఘు శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు..

- మంత్రి పదవి ఇచ్చే వరకు పోరాటం ఆగదు: బాపు నాయక్



**కోటపల్లి, సెప్టెంబర్ 11 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి ) :**బంజారా, లంబాడీ హక్కుల కోసం పోరాడుతున్న నాయకులపై ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని కోటపల్లి మండల యూత్ అధ్యక్షులు బాపు నాయక్ మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమైన ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాపు నాయక్ మాట్లాడుతూ.. బంజారాలకు మంత్రి పదవి ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా భయపడేది లేదని, లంబాడీ జాతి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు.

తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు అర్హత ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కులగణనలో ఎస్టీ లంబాడీల జనాభా వివరాలను బహిర్గతం చేయాలని, ఎస్టీలు సాగు చేస్తున్న భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి.. వాటి అమలుపై ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులతో అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని బాపు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

లంబాడీ జాతి హక్కుల కోసం భవిష్యత్తులో చేపట్టే ప్రతి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని బాపు నాయక్ హెచ్చరించారు.

# బోడుప్పల్ కార్యాలయంలో మట్టి గణేష్ విగ్రహాలు పంపిణీ





– మట్టి విగ్రహాలు పర్యావరణహితంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి – డిసి శైలజ

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్11(మన మీ వార్త) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ, పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు.

బోడుప్పల్ సర్కిల్‌కు మొత్తం 4,932 పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలు అందాయి. వీటిలో 8 అంగుళాల విగ్రహాలు 3,933, 12 అంగుళాల విగ్రహాలు 666, 15 అంగుళాల విగ్రహాలు 333 ఉన్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ,ప్రజలు మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో (ఎస్.డబ్ల్యూ.ఎం) విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో శనివారం ఉదయం 9:30 గంటల నుంచి పీర్జాదిగూడ, మేడిపల్లి ప్రాంతాల కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను పీర్జాదిగూడ కౌన్సిల్ హాల్‌లో పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలు కావలసిన వారు



బోడుప్పల్ కార్యాలయం నుంచి తీసుకువెళ్లవచ్చని డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని మీడియా ప్రతినిధులను డిప్యూటీ కమిషనర్ కోరారు.

# ఎస్ఐఆర్, రెడ్‌క్రాస్ ఎన్నికలు, డిజిటల్ క్రాప్ సర్వేపై సమీక్ష

– సంబంధిత అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలో కొనసాగుతున్న వివిధ ముఖ్యమైన కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (రాజూవషిఖుశ్రీ ×త్వఅంఱజవ =వఱఱంఱశీఅ), ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు, డిజిటల్ క్రాప్ సర్వే, సెన్సస్, ఫార్మ్ ఫండ్స్ తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశానికి సంబంధించిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, సంబంధిత దరఖాస్తుల పరిశీలన, డేటా నమోదు తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

అదేవిధంగా రెడ్‌క్రాస్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలను సమీక్షించారు.




ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

డిజిటల్ క్రాప్ సర్వేపై సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, రైతులకు సంబంధించిన పంటల సమాచారం ఎలాంటి తప్పులు లేకుండా డిజిటల్ విధానంలో నమోదు అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. సెన్సస్ కార్యక్రమానికి సంబంధించి చేపడుతున్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ, ప్రతి దశలోనూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

అలాగే ఫార్మ్ ఫండ్స్ తదితర అంశాలపై కూడా



అధికారులతో చర్చించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, క్షేత్రస్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యక్రమాల పురోగతిని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో. అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి , ఆర్డీవో సుమ, జడ్పీ సీఈవో వసంత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ తప్పనిసరి

– హైపర్‌టెన్షన్, డయాబెటిస్ రోగులపై నిరంతర ఫాలోఅప్ చేయాలి

– పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

– జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మారుతీ నందన్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 మీ వార్త

పెద్దమందడి మండలం న్యూస్ : పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. మారుతీ నందన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌సీడీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి డా. మంజుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఎన్‌సీడీ బృందం, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) స్క్రీనింగ్, చికిత్స, ఫాలోఅప్ ప్రక్రియలను సమీక్షించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తిని గుర్తించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడం ద్వారా రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడంపై అధికారులు దృష్టి సారించారు.ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని 30 సంవత్సరాలు పైబడిన



వ్యక్తుల పూర్తి జాబితాను సిద్ధం చేయాలని డా. మారుతీ నందన్ సూచించారు. ఆ జాబితాలో స్క్రీనింగ్ పూర్తయినవారు, స్క్రీనింగ్ పెండింగ్‌లో ఉన్నవారు, ఇంకా స్క్రీనింగ్ ప్రారంభించని వారు, మరణించినవారు, వలస వెళ్లినవారు అనే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం ఆశా కార్యకర్తల నుంచి సేకరించిన సమాచారాన్ని ఏఎన్ఎంలు ఆశాల వారీగా సమగ్రంగా నమోదు చేసి, పూర్తి వివరాలను వైద్యాధికారికి సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇదే సమయంలో ఇప్పటికే హైపర్‌టెన్షన్, డయాబెటిస్ తదితర ఎన్‌సీడీ వ్యాధులకు చికిత్స



పొందుతున్న రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఎల్‌హెచ్‌పీలకు సూచించారు. ఆయా రోగులను నిరంతరం ఫాలోఅప్ చేస్తూ, వారు క్రమం తప్పకుండా చికిత్స పొందుతున్నారా లేదా, మందులు వినియోగిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి చికిత్స కొనసాగుతున్నట్లు నిర్ధారించాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించి, ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీల పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి అర్హుడి స్క్రీనింగ్ పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు...

## సూర్యాపేట పట్టణంలో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో వీధి కుక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**సూర్యాపేట :** పట్టణంలో మెంజ్ వైరస్ సోకి చర్మవ్యాధులతో బాధపడుతున్న వీధి కుక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని వీధి కుక్కల చర్మవ్యాధులు, ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై వార్త కథనం వచ్చిన విషయం తెల్సిందే. దీనికి మానవతా దృక్పథంతో స్పందించిన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కల చికిత్స కోసం సుమారు రూ. 1.80 లక్షల విలువైన ఇంజెక్షన్లు, మందులను హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు పంపించారు. చర్మవ్యాధులతో బాధప డుతున్న కుక్కల చికిత్స కోసం రూ. 1.80 లక్షల విలువైన ఇంజెక్షన్లు, మందులను సూర్యాపేటకు పంపించడం పట్ల ఆమెకు పట్టణ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా,, ా కిరణ్ కుమార్ మరియు జిల్లా బ్లూ క్రాస్ ఇంఛార్జ్ నరేందర్ నాయుడు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి మరియు కమీషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి సహకారంతో పట్టణంలో ఇప్పటివరకు 194 వైరస్ సోకిన కుక్కలను గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి దశలవారీగా చికిత్సలు అందించి పూర్తిస్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇటీవల బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ షెల్టర్ డైరెక్టర్ ఎన్.ఎస్.కె కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సూర్యాపేటకు వచ్చి చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ నుంచి మందులు తీసుకువచ్చి చికిత్స కార్యక్రమాన్ని గత జూలై నెలలో ప్రారంభించామని తెలిపారు. పట్టణంలోని 48 వార్డులలో వైరస్ సోకిన కుక్కలను గుర్తించి అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందించి వ్యాధి తగ్గుముఖం పట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాచర్ల గణేష్(వా), వేణు(రూ), లింగస్వామి(వెటర్నరీ వ్యాక్సినేటర్), అస్రరుద్దీన్(ఓఎస్), మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివసేన గ్రేటర్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ :** శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు 'గణేష్ గౌటె' జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్, యాదగిరి, కృష్ణ, భరత్, హజార్, సంతోష్, రాము తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల శ్రేణులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటర్లకు మరో అవకాశం.. 12, 13న ప్రత్యేక క్యాంపెయిన్

**హియరింగ్‌కు హాజరుకాని వారు దస్తావేజులతో సంప్రదించాలి**




**శంకర్‌పల్లి, :-** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఎస్ఐఆర్‌కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన ఓటర్ల కోసం ఈనెల 12, 13 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొనగా, కొంతమంది ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మిగిలిన ఓటర్లు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన దస్తావేజులతో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6, ఓటరు వివరాల్లో సవరణల కోసం ఫారం-7, 8లను సమర్పించాలని కోరారు.

## లడ్డూ వేలంలో 'సోను భాయ్' హవా.. వరుసగా 7 సార్లు దక్కించుకుని రికార్డు!

**హైదరాబాద్, :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగే లడ్డూ వేలంపాటల్లో హరిబౌలి డివిజన్‌కు చెందిన ప్రముఖ నేత 'సోను భాయ్' (రాకేశ్ గైక్వాడ్) తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వరుస విజయాలతో గణనాథుడి ప్రసాదాన్ని దక్కించుకుంటూ ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన వివరాల ప్రకారం.. సోను భాయ్ 2019 నుంచి 2024 వరకు వరుసగా లడ్డూ వేలంలో విజేతగా నిలిచారు. తాజాగా మరోసారి లడ్డూను కైవసం చేసుకుని, డబుల్ హ్యాట్రిక్‌తో కలిపి మొత్తం 7 సార్లు విజేతగా నిలిచారు. ఇప్పటివరకు ఆయన మొత్తం రూ. 1,72,000 వెచ్చించి స్వామివారి లడ్డూ ప్రసాదాలను దక్కించుకోవడం విశేషం.




భక్తిభావం, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే సోను భాయ్ గణేశ్ ఉత్సవాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా లడ్డూ వేలాల్లో విజయం సాధించడం ఆ గణనాథుడి కృప, ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యమైందన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగుతూ, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో హరిబౌలి డివిజన్‌లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన భారత్ సేవా సహకార ఫోరం



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తెలంగాణ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ సౌజన్యంతో చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు మురళి ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది పర్యావరణ పరిరక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే లక్ష్యంతో భారత సేవా సహకార ఫోరం ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమం లో ట్రినిటీ విద్యాలయ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ నరసింహ గౌడ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు ఆవుల యేసు యాదవ్ వరకాల రవి గౌడ్ బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు

# కులగణన తప్పనిసరి

-మొదటిపేజీ తరువాయి

తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. వారి జనాభాతోపాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక పరిస్థితి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై కచ్చితమైన సమాచారం ఉంటేనే ప్రభుత్వాలు సరైన విధానాలను రూపొందించగలవని తెలిపారు. డేటా లేకుండా బీసీలకు ఎంత వాటా కల్పించాలో ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు.

### మండల్ కమిషన్ నుంచి రిజర్వేషన్ల వరకు..

బీసీల హక్కుల కోసం దేశంలో జరిగిన పరిణామాలను మంత్రి ప్రస్తావించారు. 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం కాకా కాలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం 1979లో బి.పి. మండల్ కమిషన్ ఏర్పడి దేశవ్యాప్తంగా బీసీల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫారసు చేసిందని, 1990లో ఆ సిఫారసుల అమలుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తుచేశారు. 1992లో ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించి కీలక మార్గదర్శకాలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ) ఏర్పడిందని, 2018లో 102వ రాజ్యాంగ సవరణ ద్వారా దానికి రాజ్యాంగ హోదా లభించిందన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించేందుకు జస్టిస్ రోహిణి కమిషన్‌ను కూడా కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు.



### తెలంగాణ కుల సర్వే చారిత్రక నిర్ణయం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే సామాజిక న్యాయానికి పునాది వేసిందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి ఎంత జనాభా ఉంది? వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం ఎంత? రాజకీయంగా వారి వాటా ఎంత? వంటి అంశాలపై స్పష్టత రావడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు.
ఇది కేవలం జనాభా లెక్కలు సేకరించే కార్యక్రమం కాదని.. సామాజిక న్యాయానికి బలమైన పునాది అని మంత్రి పేర్కొన్నారు. బీసీల హక్కులను సాధించేందుకు అవసరమైన గణాంక ఆధారాలను ఈ సర్వే అందిస్తుందని తెలిపారు.

### 'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్'

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమానత్వం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన 'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్' నినాదం సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేస్తోందన్నారు. జనాభాలో ఏ వర్గానికి ఎంత వాటా ఉంటే.. అవకాశాలు, అధికారంలోనూ అంతే వాటా ఉండాలనే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్నప్పటికీ బీసీల జనాభా లెక్కలు తేల్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తోందని మంత్రి ప్రశ్నించారు. బీసీలు ఎంతమంది ఉన్నారో తెలియకుండా వారికి ఎంత వాటా ఇవ్వాలో ఎలా నిర్ణయిస్తారని అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలంటే వారి జనాభా, సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై ఖచ్చితమైన గణాంకాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

### కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు లేదు?

బీసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. బీసీల సమస్యలు, వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షించే వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. బీసీల జనాభా లెక్కలు తేల్చడంతోపాటు వారి హక్కులకు అనుగుణంగా సామాజిక న్యాయం అందించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీల కులగణనను స్పష్టంగా చేర్చాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. బీసీలను లెక్కించడం ద్వారా వారి జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. 'కులగణన చేపట్టండి.. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయండి' అని కేంద్ర ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.

## 'ఎనిమీ ప్రాపర్టీ'స్ భూముల్లో ఆక్రమణలు

# నాలుగెకరాల్లో తాత్కాలిక నిర్మాణాలు

హైదరాబాద్‌లోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములను కొందరు అక్రమార్కులు కొద్ది రోజులుగా మెల్లిమెల్లిగా ఆక్రమించుకుంటున్నారు. సమీపంలోనే ఓఆర్ఆర్, ఎకో పార్కు, బుద్వేల్ లేఅవుట్, రేడియల్ రోడ్డు-2 జంక్షన్ రావడంతో ఈ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది. ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేద్దామని సుమారు నాలుగెకరాల్లో ఏకంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు, షెడ్లు నిర్మించేందుకు వీలుగా చకచకా పిల్లర్లను వేస్తున్నారు. కళ్లెదురుగా కనిపిస్తున్నా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



### సుమారు 1300 ఎకరాలు

కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములు సుమారు 1300 ఎకరాల వరకు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో పదుల ఎకరాల్లో దశాబ్దాల క్రితం నుంచి కొందరు రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. ఎనిమీస్ ప్రాపర్టీస్‌ను పరిరక్షించాలంటూ కేంద్ర హోంశాఖ ఆదేశించడంతో ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, వాటికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిషేధించింది.

### సర్వేలు, ఆక్రమణల గుర్తింపుతోనే సరి

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై రెవెన్యూ అధికారులు ఇటీవలే క్షేత్ర సర్వే చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధుల్లో వందల ఎకరాలున్నాయని, వీటిలో కొన్ని ఎకరాలను రైతులు ఆక్రమించుకోగా వాటి వివరాలను భూ రికార్డుల్లో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు రిపోర్టు తయారు చేశారు. కొత్వాల్‌గూడలోని ఎనిమీ ప్రాపర్టీస్ భూముల్లో ఆక్రమణలు కూడా ఈ నివేదికల్లో ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఈ భూముల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఇటువైపు కూడా రావడం లేదు. దీంతో ఆక్రమణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి.

### ఆ జాబితాలో 13 వేల ఎకరాలు

1962లో భారత్‌పై చైనా దండయాత్ర, 1965-71 వరకు జరిగిన ఇండో-పాక్ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న భారతీయుల్లో వందల మంది దేశాన్ని వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం పాకిస్థాన్, చైనా దేశాల్లో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్నారు. ఆ సందర్భంలో ఇక్కడున్న వారి ఆస్తులను 'ఎనిమీ ప్రాపర్టీస్' అంటారు. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కి ప్రభుత్వం అప్పగించింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల ఎకరాల భూములున్నట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద రికార్డులున్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తుల్లో 60 శాతం వరకూ ఆక్రమణలకు గురి అవుతున్నాయి. మరికొన్నింటిపై కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్నాయి.ఖ

# అమెరికా నుంచి బంగారం తరలిస్తున్న నెదర్లాండ్స్

**హైదరాబాద్ :** రష్యా, ఉక్రెయిన్ వార్ కారణంగా యూరప్, అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. అనిశ్చితి పెరుగుతున్న సమయంలో అమెరికాపై విశ్వాసం కూడా సన్నగిల్లుతోంది. నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు (డీఎన్‌బీ) కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలోని గణనీయమైన పరిమాణంలో బంగార నిల్వలను సురక్షిత ప్రదేశానికి మార్చింది. అమెరికా, కెనడా నుంచి సుమారు 86 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లో ఉంచింది. సంక్షోభ సమయంలో తక్షణ లావాదేవీలకు అనుకూలంగా ఉండేలా చేసిన వ్యూహంగా భావిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నుంచి ఆగస్టు మధ్య కాలంలో తరలింపు ఆపరేషన్ జరిగింది. మొదటి దశలో సుమారు 27 టన్నులను అమెరికా, కెనడా బ్యాంకుల నుంచి నేరుగా తీసుకొచ్చి నెదర్లాండ్స్ మీదుగా లండన్‌కు చేర్చారు. మిగిలిన భాగాన్ని న్యూయార్క్‌లో విక్రయించి, లండన్‌లో తిరిగి కొనుగోలు చేసే పద్ధతిని అవలంబించారు. రవాణా సమయంలో ఎదురయ్యే ప్రమాదాలు, భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో, వేర్వేరు రూపాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామని డచ్ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల ఏకమొత్తంలో తరలించే రిస్క్ తగ్గిందని తెలిపింది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులే బంగారం తరలింపునకు ప్రధాన కారణం.. అమెరికా, కెనడా మధ్య పరస్పర సుంకాలు విధించుకుంటున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌తో సంబంధించిన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా అశాంతి వంటివి



ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఇటువంటి అనిశ్చిత వాతావరణంలో బంగారం వంటి ఆస్తిని సులభంగా యాక్సెస్ చేసుకునే, వ్యాపారం చేసే ప్రదేశంలో ఉంచాలనే ఆలోచనతోనే ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. లండన్ ప్రపంచంలోనే అతిపెద్ద బంగార మార్కెట్‌గా నిలుస్తోంది. అక్కడ కొనుగోలు, విక్రయం, తాకట్టు వంటి లావాదేవీలు చాలా సులభం, వేగవంతం. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లు అత్యంత ఉన్నత స్థాయి భద్రతా వ్యవస్థతో కూడి ఉన్నాయి. బాంబు దాడులను కూడా తట్టుకునేలా నిర్మించబడ్డాయి, అనధికార ప్రవేశం దాదాపు అసాధ్యం. ప్రపంచంలోని మొత్తం బంగార నిల్వల్లో సుమారు ఐదో వంతు ఇక్కడ ఉంది. వీటిలో 90 శాతానికి పైగా వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు, పెద్ద సంస్థలకు చెందినవి. కేవలం చిన్న భాగమే స్థానికం. అంతేకాకుండా, వాల్ట్ లోపలే ఒక దేశం నిల్వ నుంచి మరొక దేశం నిల్వకు మార్చడం ద్వారా తరలింపు పూర్తవుతుంది. భౌతిక రవాణా అవసరం లేకుండానే దేశాల మధ్య బదిలీ సాధ్యమవుతుంది. ఇది సంక్షోభ కాలంలో కీలక ప్రయోజనం. అనేక దేశాలు తమ బంగార నిల్వలను ఎక్కువ భద్రతా, లిక్విడిటీ ఉన్న ప్రాంతాలకు మార్చుకుంటున్న ధోరణిని కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భౌగోళిక రాజకీయ రిస్కులు పెరిగే కొద్దీ, బంగారం వంటి సంప్రదాయ ఆస్తులపై ఆధారపడటం పెరుగుతుంది. అయితే, ఇటువంటి తరలింపులు ఖర్చు, సమయం, సమన్వయం అవసరమైన క్లిష్టమైన ప్రక్రియలు. భవిష్యత్తులో మరిన్ని కేంద్ర బ్యాంకులు ఇలాంటి జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

2025-26లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23,729 కోట్లు, 2026-27లో రూ.27,663 కోట్లు కేటాయించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలకు మేలు జరగాలనే కీలకమైన విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు 28,163 ఉన్నాయని, 28.77 లక్షల మంది విద్యార్థులు వాటిలో చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మూడేళ్లలో విద్యాశాఖపై రూ.7,554 కోట్లు అదనంగా ఖర్చు పెట్టామని రేవంత్ రెడ్డి వివరించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలని కానీ, తెలంగాణలో మాత్రం 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. 55 రోజుల్లో 10,600 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశామన్నారు. ఏ చిన్న ఆరోపణ కూడా లేకుండా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. 10ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 7,857 మంది టీచర్లను నియమించిందని రేవంత్ రెడ్డి చెప్పారు. వచ్చే ఏడాది రాష్ట్రానికి హార్వర్డ్ వర్సిటీ రాబోతోందన్నారు. లండన్ వర్సిటీ, నార్త్ ఈస్టర్న్, వర్జీనియా వర్సిటీలూ రాబోతున్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు

పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ ప్రచారం వందశాతం పచ్చి అబద్ధమన్నారు. ఏటీసీలు ప్రైవేటీకరణ అయ్యాయా? అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్‌ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాలిటెక్నిక్‌లు ఇప్పటి వరకు ఎలా ఉన్నాయో అలాగే ఉంటాయని స్పష్టం చేశారు. 'పాలిటెక్నిక్ మూడేళ్ల డిప్లొమా కోర్స జీవో 97లో కావాలంటే సవరణ చేస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అకడమిక్ హోదా, మూడేళ్ల డిప్లొమా కోర్సు యథాతథంగా కొనసాగుతాయన్నారు. స్కిల్ వర్సిటీకి ఏఐసీటీఈ ఆమోదం తీసుకొస్తున్నామని ఆయన అసెంబ్లీలో వెల్లడించారు. సర్వీసు నిబంధనలు మార్చలేమని, మార్చినా కోర్టులు ఊరుకోవన్నారు. ఏటీసీల భూములు తీసుకోలేదు 282 ఎకరాలు అదనంగా ఇచ్చామన్నారు. విద్యార్థులకు అవకాశాలు ఇవ్వడం కోసమే స్కిల్ వర్సిటీలు తెచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

### విద్యార్థులపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా భావిస్తున్నాం

విద్యార్థులపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఒక్కో విద్యార్థిపై ఏడాదికి సగటున రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పట్టాలు తప్పిన విద్యావ్యవస్థను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నామన్న ఆయన, రెండేళ్లలో ఎంతో కొంత మెరుగుపడిందన్నారు. 'సాధ్యమైతే సహకరించండి లేకుంటే వదిలేయండి చులకన చేయవద్దు' అని ప్రతిపక్షాలకు సీఎం హితవు పలికారు. ప్రీప్రైమరీ లేకపోవడం వల్లే ప్రభుత్వ స్కూళ్లు దెబ్బతింటున్నాయన్నారు. ప్రీప్రైమరీ విద్య కోసం పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారన్నారు. కొన్ని అపోహల వల్ల పేదలు కూడా ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారని వివరించారు. ఇంగ్లీష్ విద్య కోసం ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారని తెలిసిందని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రీప్రైమరీ విద్యను ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ ఏడాది 4,100 స్కూళ్లలో 64వేల మంది పిల్లలకు ప్రీప్రైమరీ విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు సిబ్బందికీ మధ్యాహ్న భోజనం, బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం రూ. 927కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు

## గ్రీన్ ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆయన మండలిలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వీజీఎఫ్ ద్వారా మూడుసార్లు టెండర్లు పిలిచినా, బ్యాటరీ స్టోరేజ్ ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతికత పెరిగి బ్యాటరీ ధరలు తగ్గితే ఈ ప్రాజెక్టులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా పర్యావరణహితమైన హరిత ఇంధన రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 విశేషాలను వివరించారు.
గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కేవలం 15,497 మెగావాట్లుగా మాత్రమే ఉండేదని, అయితే సెప్టెంబర్ 9 నాటికి అది 19,543 మెగావాట్లకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా ఈ ఏడాది డిమాండ్ 20,000 నుంచి 21,000 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, ఈ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకునే సాంప్రదాయ, సాంప్రదాయేతర ఇంధన వనరులను సమన్వయం చేస్తూ ఈ నూతన పాలసీని తెచ్చినట్లు తెలిపారు.
"రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోము. విద్యుత్ వ్యవస్థలో లోపాల సవరణకు రూ.వేల కోట్లు ఖర్చవుతుంది. లోపాలు సరిచేసుకోకుండా విద్యుత్ ట్రాన్స్‌మిషన్ చేయలేము. ఆర్‌డీఎస్ఎస్ స్కీమ్ కింద 60 శాతం గ్రాంటు ఇస్తారు. రాష్ట్రం మిగతా 40 శాతం భరిస్తే ఎంత డిమాండ్ ఉన్నా ఇబ్బంది ఉండదు. రాష్ట్రంలో 19 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. భారీ విద్యుత్ డిమాండ్ ఉన్నా ప్రస్తుత వ్యవస్థ ద్వారానే ట్రాన్స్‌మిషన్ చేస్తున్నారు. గ్రిడ్ కుప్పకూలకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం"- భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

### రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్

పీఎం-కుసుమ్ పథకం కింద రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు భట్టి వెల్లడించారు. ఒక్కొక్కరు 2 మెగావాట్ల చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు ప్రాంతంలో పైలట్ ప్రాజెక్ట్‌గా పూర్తి సోలరైజేషన్ పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందని, ఇటీవల కరీంనగర్‌లో ఒక ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. మణుగూరు వద్ద సింగరేణి చేపట్టిన మిథేన్ గ్యాస్ ప్రాజెక్ట్ ఖర్చు ఎక్కువగా ఉండటంతో గిట్టుబాటు కాలేదని, అయితే కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం జరుపుతున్నామని తెలిపారు.

## పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు..



-మొదటిపేజీ తరువాయి

రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను నామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సామాజిక వివక్ష, వెలికి గురవుతున్న ట్రాన్స్‌జెండర్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు, ప్రజా జీవితంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా, అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

# బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

ప్రపంచ దేశాల చూపు ఇప్పుడు భారత్ వైపు మళ్లింది. అంతర్జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని దిల్లీ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భారత్ అధ్యక్షతన దిల్లీ వేదికగా శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు హాజరవుతున్నారు. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్ సహా 11సభ్య దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి రేపుతోంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్ల నడుమ గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధి ప్రాధాన్యతలను గళమెత్తేందుకు భారత్ ఈ వేదికను సిద్ధం చేసింది. ప్రపంచ జనాభాలో సగం వాటా ఉన్న ఈ బ్రిక్స్ కూటమి దిల్లీ వేదికగా ఏ నిర్ణయాలు తీసుకోబోతోందో ఈ కథనంలో చూద్దాం.

**ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా?**

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అస్థిరత, ఉక్రెయిన్- పశ్చిమాసియా సంక్షోభాలు, అమెరికా వాణిజ్య- సుంకాల విధానాల నేపథ్యంలో దిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. “స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం”అనే థీమ్‌తో భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి అయిన గ్లోబల్ సౌత్ ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్‌ను ఒక ఇంజిన్‌గా మార్చాలని భారత్ పక్కా వ్యూహంతో అడుగులు వేసింది. ముఖ్యంగా ఆహార భద్రత, కృత్రిమ మేధ, ఇంధన స్థిరత్వం, సప్లై చైన్ సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా అగ్రనేతలు ఈ వేదికపై సమగ్రంగా చర్చించనున్నారు. అయితే, పశ్చిమాసియా సంక్షోభం విషయంలో సభ్య దేశాలైన ఇరాన్, యూఏఈ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నందున ఈ సదస్సులో ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయం కుదురుతుందా? లేదా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




**ఏడేళ్ల విరామం అనంతరం తొలిసారిగా జిన్‌పింగ్ భేటీ**

ఈ సదస్సులో ప్రధాన ఆకర్షణగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పాల్గొంటున్నారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత దాదాపు ఏడేళ్ల విరామం అనంతరం ఆయన తొలిసారి భారత్‌లో పర్యటిస్తున్నారు. వీరితో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్-సిసి ఈ సదస్సులో పాల్గొనున్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ సహా డబ్ల్యూటీఓ, డబ్ల్యూహెచ్‌ఓ, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు కూడా ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. ఇంకా ఉగాండా, నైజీరియా, క్యూబా, బెలారస్, వియత్నాం, కజకిస్థాన్ తదితర భాగస్వామ్య దేశాల ప్రతినిధులు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటారని విదేశాంగ శాఖ తెలిపింది.

**ఇక, సదస్సు షెడ్యూల్ విషయానికొస్తే,**

శనివారం మధ్యాహ్నం 02:35 నిమిషాలకు ఇంక్లూసివ్ గ్లోబల్ గవర్నెన్స్ అనే అంశంపై తొలి సెషన్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 04:25 నిమిషాలకు భారత్ ఇన్నోవేట్స్ ఎగ్జిబిషన్‌ను నేతలు తిలకిస్తారు. సాయంత్రం 05:05 నిమిషాలకు భారత్ మండపం ప్రాంగణంలో సాంప్రదాయక గ్రూప్ ఫొటో, మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చే ప్రత్యేక విందుతో మొదటి రోజు ముగుస్తుంది. ఆదివారం ఉదయం ప్రధాన సమావేశాల అనంతరం దిల్లీ డిక్లరేషన్ విడుదలతో ఈ చారిత్రక సదస్సు ముగియనుంది. కాగా, భారత్ నాల్గోసారి ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తోంది. గతంలో 2012, 2016, 2021లో భారత్ అధ్యక్షత వహించింది. చివరగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ‘దిల్లీ డిక్లరేషన్’ ఆమోదంతో ముగుస్తుంది.

# స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అడ్డంకులు పెరుగుతున్న సమయంలో భారత్ మాత్రం ఇతర దేశాలతో ఆర్థిక సంబంధాల్ని బలోపేతం చేసేలా ఆర్థిక వారధుల్ని (ఆర్థిక బంధాలు) నిర్మిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు భారత్ సుమారుగా 40 దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్ కుదుర్చుకుందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలో జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ లీడర్స్ సెషన్‌లో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యాపారాలకు అడ్డంకుల్ని తొలగించడం, ఈ రంగంలో సరికొత్త అవకాశాల్ని మరింత విస్తరించడంపైనే భారత్ దృష్టి సారిస్తుందని, ఇదే తమ విధానమని వ్యాఖ్యానించారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో దిల్లీ భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుండగా, దాని ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నాయకుల సమావేశం నిర్వహించారు.

“నేడు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపరమైన ఆంక్షలు (ట్రేడ్ బారియర్స్) పెరుగుతున్నప్పటికీ, భారత్ మాత్రం ఆర్థిక సంబంధాల్ని బలోపేతం చేస్తోంది. ఆర్థిక వారధుల్ని నిర్మిస్తోంది. 2014 నుంచి మేము దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. అందుకే బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న ఈ వేళ భారత్ వ్యవసాయం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ గ్రిడ్స్ వంటి రంగాల్లో కొత్త సహకార నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేశాం.”

**‘ఆ పరిశ్రమలకు మేం ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నాం’**

ఇంకా తాము స్టార్టప్స్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నామని మోదీ చెప్పారు. ఇందులో భాగంగా బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్,



బ్రిక్స్ ఎంఎస్ఎంఈ పోర్టల్, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ వంటి వినూత్న వేదికల్ని ప్రారంభించామని, బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు వీటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 2006లో కేవలం 4 దేశాలతో ప్రారంభమైన బ్రిక్స్ ప్రయాణం, ఈ 20 ఏళ్లలో సభ్యులు, భాగస్వాములు కలిపి 21 దేశాల కుటుంబంగా అవతరించిందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ఇప్పుడు ప్రపంచ జనాభాలో సుమారు 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికిపైగా వాటా బ్రిక్స్ దేశాలదేనని స్పష్టం చేశారు.

ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోందని మోదీ వ్యాఖ్యానించారు. ఇక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్నా భారత్ మాత్రం ఇంధనం నుంచి టెక్నాలజీ వరకు శక్తిమంతమైన సరఫరా వ్యవస్థల్ని ఏర్పాటు చేసిందని, నిలకడగా వృద్ధి, ఆర్థిక స్థిరత్వానికి భారత్ గ్యారెంటీ ఇస్తోందని పేర్కొన్నారు. ఇదే సెషన్‌లో డిజిటల్ పేమెంట్స్ గురించి కూడా ప్రస్తావించారు. భారత సాంకేతికత యూపీఐ ద్వారా ఆర్థిక సేవలు విస్తృతంగా ప్రజలకు చేరాయని, డిజిటల్ ట్రాన్సాక్షన్లకు మరింత ఊతం లభించిందన్నారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్ టైమ్ డిజిటల్ పేమెంట్స్‌లో 50 శాతం యూపీఐ టెక్నాలజీనే వినియోగిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

**వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక- పుతిన్**

బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు, అంతర్జాతీయ సంబంధాల్ని మరింత బలోపేతం చేసేందుకు నమ్మకమైన వ్యాపార భాగస్వామ్యాలే మూలస్తంభాలని, వెన్నెముక వంటివని స్పష్టం చేశారు. బ్రిక్స్ సభ్యదేశాల మధ్య వ్యాపార భాగస్వామ్యాలు పెరుగుతుండటం శుభపరిణామం అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు జరుగుతున్నాయని పుతిన్ వివరించారు. 20వ శతాబ్దం రెండో అర్ధభాగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించినట్లుగా చెప్పుకుంటున్న అభివృద్ధి చెందిన దేశాల స్థానంలో, ఇప్పుడు కొత్త ఆర్థిక చోదక శక్తులు (గ్లోబల్ గ్రోత్ ఇంజిన్స్) రూపుదిద్దుకుంటున్నాయన్నారు.

**ఇది అత్యంత క్లిష్ట సమయం- పెజెష్కియాన్**

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. ఇలాంటి సవాళ్లను బ్రిక్స్ సమర్థంగా ఎదుర్కోవాలని బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నాయకుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు పెరిగిపోతున్నాయని పెజెష్కియాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా రాజకీయ ఒత్తిడి తేవడానికి ఆర్థిక పర ఆంక్షలనే ఆయుధాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు.

# ‘భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే’

దిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో దేశంలో రాజకీయం తీవ్ర స్థాయికి చేరుకుంది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ వేళ భారత్- రష్యా మైత్రి క్రెడిట్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. ప్రధాని మోదీ తన సొంత ప్రచారాన్ని పక్కనబెడితే, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన సంబంధాలే ఉన్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. 1950- 80ల కాలంలోనే తొలుత అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే ఉక్కు నుంచి మొదలుకొని ఇంధనం, రక్షణ, అంతరిక్ష రంగాల్లో రష్యాతో (అప్పటి సోవియట్ యూనియన్) భారత్‌కు బలమైన సంబంధాలకు పునాదులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు.

1955లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ యూనియన్‌లో 16 రోజుల పాటు పర్యటన చేయడం, అదే ఏడాది సోవియట్ నాయకులు భారత్‌లో పర్యటించడం ఈ సంబంధాలకు ముఖ్యమైన మలుపుగా జైరాం రమేశ్ అభివర్ణించారు. 1971లో ఆగస్ట్ 9న దిల్లీలో భారత్- సోవియట్ శాంతి, స్నేహం, సహకార ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. ఇక 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత కొంత కాలం రష్యా- భారత్ సంబంధాలకు బ్రేక్ పడిందని, 1998లో మళ్లీ ప్రిమకోవ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వంలో సంబంధాలు మళ్లీ బలపడ్డాయని వెల్లడించారు. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ కాలంలో కీలక బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్ట్



సహా ఎన్నో భాగస్వామ్యాలు విస్తరించాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

‘దాదాపు ఏడేళ్ల పాటు సాగిన బ్రహ్మోస్ మిసైల్ జాయింట్ వెంచర్ ప్రక్రియను పుతిన్, అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో కలిసి తుదిరూపు ఇచ్చారు. ఆ తర్వాత మన్మోహన్ సింగ్ హయాంలో ఈ సహకారం మరింత విస్తరించింది. దిల్లీ, హైదరాబాద్, తిరువనంతపురంలో సంబంధిత కేంద్రాలు ఏర్పాటు చేశారు’ అని జైరాం రమేశ్ తెలిపారు. ఇంకా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్ 2010 డిసెంబర్ 22న ఐఐటీ బాంబేను సందర్శించిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

**కాంగ్రెస్ దేశాన్ని ముంచితే మోదీ నిర్మించారు- బీజేపీ ఎదురుదాడి**

అయితే కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ కూడా అంతే ఘాటుగా స్పందించింది. విదేశాంగ విధానంపై చర్చ జరిగిన ప్రతిసారీ కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు దేశంలో ప్రతికూల వాతావరణం సృష్టిస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్ దేశాన్ని ముంచితే, ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ పునర్నిర్మించిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉండేదని, అదే ఇప్పుడు మోదీ నాయకత్వంలో ప్రపంచంలోని టాప్- 5 ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని అన్నారు. ప్రస్తుతం భారత్ బ్రిక్స్‌లోనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనూ మంచి స్థానంలో నిలిచిందని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం, సప్లై చెయిన్‌లో అంతరాయాలు, గల్ఫ్‌లో యుద్ధం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ భారత వృద్ధి రేటు 7.8 శాతంగా ఉందని తెలిపారు.

**బ్రిక్స్‌లో ఇండియా మాయమయ్యే పరిస్థితి ఉండేది- సంబిత్ పాత్రా**

ఇదే సమయంలో బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2011-12 కాంగ్రెస్ పాలన సమయంలో భారత్ అధిక ద్రవ్యోల్బణం, అలాగే రూపాయి అత్యంత కనిష్ఠ స్థాయిలకు పతనం కావడం కారణంగా బ్రిక్స్ కూటమిలోని ‘×- ఫర్ ఇండియా’ స్థానంలో ఇండోనేసియాను చేర్చాలనే కథనాలు వచ్చాయని గుర్తుచేశారు. అదే భారత్ ఇప్పుడు బ్రిక్స్‌లో బలమైన భాగస్వాముల్లో ఒకటిగా నిలిచిందన్నారు. బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం వల్ల భారత్‌కు ప్రయోజనమేంటి? అని కాంగ్రెస్ ప్రశ్నించిన నేపథ్యంలో బీజేపీ ఇలా స్పందించింది. కిందటి రోజు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం- బ్రిక్స్ సదస్సుల వల్ల దేశానికి పెద్దగా ఒరిగేదేం లేదని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్..



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పైగా ఉందని చెప్పారు. జీ7 దేశాల వాటా 29 శాతమేనని తెలిపారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన ‘బ్రిక్స్ బిజినెస్ ఫోరం’లో పుతిన్ మాట్లాడారు. గత ఐదేళ్ల గణాంకాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో సగానికి పైగా బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందన్నారు. అదే సమయంలో జీ7 దేశాల వాటా 18 శాతంగా ఉందని చెప్పారు. బ్రిక్స్ ఎదుగుదలను పాశ్చాత్య దేశాలు గమనిస్తున్నాయని పుతిన్ అన్నారు. తమ పోటీ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు అవి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఈ పోటీ కొన్ని సందర్భాల్లో అసహ్యకర స్థాయికి చేరుతోందని వ్యాఖ్యానించారు. బ్రిక్స్ దేశాల కోసం కొత్త పెట్టుబడి వేదికను ఏర్పాటు చేయాలని పుతిన్ ప్రతిపాదించారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా దీనిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు సమీకరించేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. బ్రిక్స్ దేశాలకు భారీ దేశీయ మార్కెట్లు ఉన్నాయని పుతిన్ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం లోతైన మార్పులు జరుగుతున్నాయని చెప్పారు. కొత్త వృద్ధి కేంద్రాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రష్యాపై 30 వేలకు పైగా ఆంక్షలు ఉన్నాయని పుతిన్ వెల్లడించారు. ప్రపంచం మార్పుల దశలో ఉందని చెప్పారు. ఈ మార్పులు మానవాళి భవిష్యత్తుకు అవసరమని పేర్కొన్నారు.

## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది



భారత విద్యావ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్షలాది మంది యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోందని మండిపడ్డారు. వ్యవస్థలోని వైఫల్యాలను ప్రతిరోజూ అనుభవిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొంతును వినడం ద్వారానే ఈ వ్యవస్థను బాగు చేయడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్ లీకులు, అధిక ఫీజులు, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక సదుపాయాల గురించి శుక్రవారం ఎక్స్? వేదికగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.

“భారత విద్యా వ్యవస్థ ఏ తరాన్ని అయితే ఉన్నత స్థాయికి తీసుకురావాలో అనుకుంటుందో, అదే తరాన్ని విఫలం చేస్తోంది. అయితే, ప్రతిరోజూ దాని వైఫల్యాలను అనుభవిస్తున్న వారి మాటలు వినడం వల్లే ఆ సమస్యను సరిద్దిదడం సాధ్యమవుతుంది. కాబట్టి, విద్యా వ్యవస్థపై మీరు ఎందుకు ఆశ కోల్పోయారు? విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీ అనుభవాలను నాతో పంచుకోండి.”

విద్యావ్యవస్థలో లోపాలకు సంబంధించిన అనుభవాలను తనతో పంచుకోవాలని రాహుల్ ఒక ఆన్‌లైన్ లింక్‌ను షేర్ చేశారు. అందరం కలిసి మళ్లీ ఆశలను చిగురింపజేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కాగా, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించనున్న ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమాన్ని ఈ నెల 19న మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌లో జరగనుంది. వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు. గాంధీ కోటా, డేహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్, పుణెలో నాలుగు సమావేశాలను నిర్వహించారు. ఆగస్టు 22న పుణెలో జరిగిన చివరి కార్యక్రమం ప్రత్యేకంగా విద్యార్థినుల కోసం నిర్వహించారు.

**‘యువతతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా’**

మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ యువతతో కలిసి మాట్లాడేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రాహుల్ అన్నారు. అయితే, కేవలం కొద్దిమందితో మాట్లాడితే ఈ సమస్యకు పరిష్కారం దొరకదని, దేశంలోని ప్రతి ఒక్క విద్యార్థి స్వరాన్ని, వారి బాధను, వారి విలువైన అభిప్రాయాలను వినడం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం తన ఎక్స్ పోస్టులో రాహుల్ గాంధీ ఈ మేరకు పోస్టు పెట్టారు. ‘నేడు అస్తవ్యవస్థమైన విద్యా వ్యవస్థ మీ ఆశల జ్వాలను ఆర్పేసి, మీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన తీరును దేశం మొత్తం గమనిస్తోంది’ అని పేర్కొన్నారు. అందుకే యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ‘ఛాత్రోం కీ గూంజ్?’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశంలోని వివిధ నగరాల్లోని యువతను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 19వ తేదీన మరోసారి యువత ముందుకు రానున్నట్లు తెలిపారు.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం**

ఇదిలా ఉండగా, ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంపై అప్పట్లో బీజేపీ, కాంగ్రెస్? మధ్య మాటల యుద్ధం జరిగింది. ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమాన్ని ‘పైసే కీ గూంజ్’ (డబ్బుల గర్జన) అని బీజేపీ ఎద్దేవా చేసింది. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ విద్యార్థుల పేరు చెప్పుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రజలను సమీకరించేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు భారీగా డబ్బు చెల్లించిందని ఆరోపించింది. అయితే, బీజేపీ చేసిన ఆరోపణలపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. జెన్ జీలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతుని చూసి బీజేపీ భయపడుతోందని వ్యాఖ్యానించాయి. ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాలను చూస్తుంటే రాహుల్ గాంధీ విషయంలో బీజేపీ నిజంగా భయపడినట్లే కనిపిస్తోందని ఎన్‌సీపీ(ఎస్‌పీ) నేత రోహిత్ పవార్ పేర్కొన్నారు.

## ఆర్మీ వెపన్స్ చోరీ కేసులో షాకింగ్ ట్విస్ట్.. పాక్ ఆయుధ డీలర్‌తో మల్లేశ్‌కు సంబంధాలున్నాయా?

బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ వెపన్స్ చోరీ కేసులో దర్యాప్తు కొలిక్కి వస్తున్న కొద్దీ కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హవాల్దార్ మల్లేశ్‌కు పాకిస్థాన్‌కు చెందిన ఆయుధ డీలర్లతో సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశ్ సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించిన అధికారులకు పలు అనుమానాస్పద అంశాలు కనిపించినట్లు సమాచారం. అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఓ ఆయుధ డీలర్‌ను ఫాలో అవుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. సదరు పాక్ డీలర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వివిధ రకాల షాట్‌గన్స్, ఏకే-47 తుపాకులకు సంబంధించిన వీడియోలను పోస్టు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీంతో మల్లేశ్ ఆ ఖాతాను ఎందుకు ఫాలో అయ్యాడు? అతడికి ఆ డీలర్‌తో ఏమైనా ప్రత్యక్ష సంబంధాలున్నాయా? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512